

2వ పేజీలో...

## రామయ్య సేవలో దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి


# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

గురువారం 11, మే 2023 | 16 పేజీలు


## పాలేరుపై ఎర్రజెండా ఎగరడం ఖాయం : తమ్మినేని 16లో...






### మంత్రి సాక్షిగా ఎమ్మెల్యేల మాటల యుద్ధం

### సహనం కోల్పోయిన ఇరు పార్టీల జిల్లా అధ్యక్షులు

# రేగా vs పొదెం

**రాష్ట్ర అటవీ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం అధికారికంగా చేపట్టిన ఒక కార్యక్రమంలో నువ్వెంత అంటే .. నువ్వెంత అంటూ ఇరువురు ఎమ్మెల్యేలు దూషించుకుంటూ వేదికపైనే వాగ్వివాదానికి దిగిన సంఘటన గురువారం దుమ్ముగూడెంలో చోటుచేసుకుంది.**

**దుమ్ముగూడెం,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీడీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బోనస్ చెక్కుల పంపిణీ కార్యక్రమం రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చేతులమీదుగా అందించే కార్యక్రమాన్ని చేపట్టింది. అందుకు దుమ్ముగూడెం మండలాన్ని ఎంపిక చేసుకుని అటవీ శాఖ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలంలోని ములకపాడు గ్రామం వద్ద



# రేగా వర్సెస్ పొదెం

**(మొదటి పేజీ తరువాయి..)**

సభా వేదికను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ప్రసంగించగా .. అనంతరం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ప్రసంగిస్తున్నారు. ఇంతలో రేగా ప్రసంగానికి అడ్డుతొలుగుతూ భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో రాజకీయ పార్టీల గురించి మాట్లాడడం ఏమిటని ఆయన రేగాను ప్రశ్నించారు. రేగా ప్రసంగంలో తునికాకు కార్మికుల బోనస్ చెక్కుల పంపిణీ గురించి మాట్లాడి రాష్ట్రంలో కేసీఆర్ మూడవసారి అధికారం చేపడతారని అనడంతో భద్రాచలం ఎమ్మెల్యే వీరయ్య అడ్డుకున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల గురించి చెప్పాలలి కానీ వచ్చే ఎన్నికల గురించి మాట్లాడడం ప్రసంగించడం ఏమిటని రేగా ప్రసంగానికి అడ్డుతగిలారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో భద్రాచలం డివిజన్‌ను ఎంతో అభివృద్ధి చేశామని, ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని పొదెం వీరయ్య అన్నారు.

దీంతో రేగా కల్పించుకుని మీ కార్యక్రమాలు మీరు చెప్పుకోండి అని నువ్వెంత అంటే .. నువ్వెంత అనుకుని ఒకరిపై ఒకరు వాగ్వివాదానికి దిగుతూ దూసుకువెళ్ళారు. ఈ తరుణంలో అక్కడ ఉన్న అధికార యంత్రాంగం, ప్రజలు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. జిల్లా కలెక్టర్ అనుదీప్, జిల్లా ఎస్పీ వినీత్, రాష్ట్ర అటవీ శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని ఇద్దరు ఎమ్మెల్యేలకు సర్ది చెప్పారు. ఈ తతంగం జరుగుతుండగానే ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రసంగించడానికి తయారయ్యారు.

మంత్రి కూడా ఇద్దరిని వారించి ప్రసంగించడానికి సిద్ధమవుతున్న తరుణంలో వేదికపై కూర+్చున్న ఎమ్మెల్యేలపై మరోసారి లేచి వాగ్వివాదానికి పడ్డారు. మరలా అధికారులు జోక్యం చేసుకుని ఇద్దరికి సర్ది చెప్పి కూర్చోపెట్టారు. ఒక పక్క అధికార పార్టీ బీఆర్ఎస్‌కు చెందిన జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మరో పక్క ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్‌కు చెందిన జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య ఇద్దరి మధ్య తలెత్తిన ఈ వాగ్వివాదం ఎటు దారితీస్తుందోనని రాజకీయ వర్గాలు ఆందోళన చెందుతున్నాయి.

# రామయ్య సేవలో దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని బుధవారం దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి దర్శించుకున్నారు. భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం మండలం ములకపాడు వద్ద జరిగే సభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యేందుకు వచ్చిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ముందుగా శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. ముందుగా దేవస్థానం అధికారులు, అర్చకులు దేవస్థాన మర్యాదలతో మేళతాళాలు నడుమ పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అంతరాలయం వద్దకు విచ్చేసిన మంత్రి అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి





దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలో అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. దేవస్థాన అధికారులు శాలువాలతో ఘనంగా సత్కరించి శ్రీభద్రాచల సీతారామచంద్రస్వామి వారి మెమోంటోను బహూకరించి, శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. మంత్రి వెంట ప్రభుత్వ విఫ్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ మాజీ ఇంచార్జ మానె రామకృష్ణ, స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# ఇంటర్, టెన్త్‌లో టాపర్‌గా నిలిచిన విద్యార్థులను అభినందించిన కలెక్టర్

**ఖమ్మం విద్యా విభాగం, మే 10, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఇంటర్మీడియట్, పదవతరగతి ఫలితాలలో అత్యున్నత మార్కులు సాధించి టాపర్‌లుగా నిలిచిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ అభినందించారు. బుధవారం ఐడిఓసీలోని సమావేశ మందిరంలో జిల్లాలోని గురుకులాల్లో చదువుకుంటూ అత్యుత్తమ ఫలి తాలు సాధించిన టాపర్‌లను కలెక్టర్ అభినం దించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో ఎక్కడ ఏ స్థాయిలో ఉన్నామో చూపించుకోవడానికి పరీక్షలు ఒక మంచి అవకాశం కల్పిస్తాయని అన్నారు. పిల్లల ను చదివించడంలో ఆడ, మగ అనే తేడాను చూపించకూడదన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతో మంచిస్థాయికి చేరుకొని సమాజానికి స్ఫూర్తిగా ఉండాలన్నారు. నీట్



అర్హత పరీక్ష ఎలా రాస్తారని, జెఇఇ, ఎంసెట్ పరీక్షలలో కూడా రాణించాలన్నారు. పరీక్షలకు అవసరమైన శిక్షణను అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రాష్ట్రంలో టాపర్‌గా నిలిచిన చింతకాని కేజీబివి విద్యార్థిని ఆదిలక్ష్మీ 3వ ర్యాంకర్‌గా నిలిచిందని, ఖమ్మం రూరల్ కేజీబివి విద్యార్ధిని ప్రస్తుతి, డా బీఆర్. అంబేద్కర్ జూనియర్ కళాశాలలలో 990 మార్కులు సాధించిన మేఘన, బీసీ సంక్షేమ గురుకులాల్లో 988 మార్కులు సాధించిన లావణ్య, లక్ష్మణరావు, మైనార్టీ గురుకులాల్లో 975 మార్కులు సాధించిన కావ్య, రంజాన్ బాషా, సమీరాలను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సోమశేఖర్ శర్మ, తెలంగాణ మైనార్టీ గురుకులాల అర్సీవో జ్యోతి , సంఘీక సంక్షేమ గురుకులాల ఆర్సీవో ప్రత్యూ ష, గురుకులాల ఆర్సీవో ప్రత్యూష, గురకులాల ప్రన్సిపల్స్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జింకురాంతండా వాసికి గుగులోత్ యాకయ్యకి డాక్టరేట్

**రాయపర్తి, మే 10, ప్రభాతవార్త**

రాయపర్తి మండల పరిధిలోని జింకురాం తండా గ్రామానికి చెందిన గుగులోతు స్వామి, జమున దంపతులకు కుమారుడు గుగులోతు యాకయ్యకి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో డాక్టరేట్ అవార్డు ప్రకటిచింది. కాకతీయ విశ్వవిద్యాలయం ఎంకామ్, కామర్స్ విభాగంలో పీజీ చేసిన అనంతరం యాకయ్య యూజీసీ నెట్ జూనియర్ రిజెర్చ్ ఫెలోషిప్(జేఆర్ఎఫ్) అసిస్టెంట్ ప్రొఫేసర్‌కు అర్హత సాధించిన సందర్భంగా ఉస్మాని యూనివర్సిటీ కామర్స్ విభాగంలో ప్రొఫేసర్ టి.కృష్ణమూర్తి పర్యవేక్షణలో విస్తృత పరిశోధన చేశారు. ఇందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందినారు. చదవులో అత్యంత ప్రాధాన్యత కలిని పీహెచ్‌డీ డిగ్రీ వచ్చినందున చాలా సంతోషంగా ఉందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



## రేగా కుమారుడిని ఆశీర్వదించిన అటవీ శాఖ మంత్రి

**మణుగూరు, ప్రభాతవార్త, మే 10ః**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బుధవారం పర్యటించిన అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి తన పర్యటనలో భాగంగా పినపాక నియోజకవర్గం కరకగూడెం మండలంలో కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ క్రమంలో మణుగూరు క్యాంపు కార్యాలయంలో మంత్రికి ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, మణుగూరు జడ్పీటీసీతోపాటు స్థానిక నేతలు ఘనంగా స్వాగతం పలికారు. క్యాంపు కార్యాలయంలో కాసేపు విడిది చేసిన ఆయన తెలంగాణ ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు కుమారుడు నవదీప్ దొర జన్మదినం సందర్భంగా ఆశీర్వదించారు. క్యాంపు కార్యాలయంలో తేనీటి విందు స్వీకరించిన ఆయన నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పలు అంశాలు రేగా కాంతారావుతో చర్చించారు. అనంతరం మంత్రి పర్యటన షెడ్యూల్‌లో భాగంగా కరకగూడెంలో తునికాకు చెక్కుల పంపిణీకి హాజరయ్యారు.

## మానవత్వం మంట కలిసింది..!

**స్టేషన్‌ఘన్‌పూర్, మే10 ప్రభాతవార్త :**

మానవత్వం మంటకలిసిపోతున్న ఈ రోజుల్లో ఆడపిల్లగా పుట్టడమే ఆ పసిపాపకు శాపమైంది.. పుట్టి మూడు నాలుగు రోజులు కూడా కాలేదు ఇంకా బొడ్డును కూడా తెంపకుండానే ఆడపసికందు నడుముకు చున్నీతో బండను కట్టి రిజర్వాయర్‌లో పడేసిన కసాయి తల్లిదండ్రులున్న ఈ రోజులలో ఆడపిల్లల మనుగడ ఏవిధంగా ఉందో ఈ సంఘటన స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్‌లో బుధవారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్లితే స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్ పంపువద్ద నుంచి అటుగా వెళ్లుతున్న ఇద్దరు వ్యక్తులు రిజర్వాయర్‌లో తేలుతున్న పసిపాప మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటన స్థలానికి ఎస్ఐ బి.శ్రావణ్‌కుమార్ గౌడ్ సిబ్బందితో కలిసి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీయించి చూడగా మూడునాలుగు రోజుల క్రితం పుట్టిన ఆడపిల్ల నడుముకు బండరాయి కట్టి ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు రిజర్వాయర్‌లో పడేశారని ఎస్ఐ తెలిపారు. పసిపాప మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎంకు తరలించడం జరిగిందని, కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## నిబంధన ప్రకారం ఆర్అండ్ఆర్ ప్యాకేజీ తయారు చేయాలి

**భూపాలపల్లి, మే10, ప్రభాతవార్త**

జిల్లాలో సింగరేణి సంస్థ భూసేకరణలో భాగంగా ఆర్అండ్ఆర్ ప్యాకేజిని ఎలాంటి అవకతవకలు లేకుండా తయారు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా సంబందిత అధికారులను ఆదేశించారు. బుధవారం భూపాలపల్లి తహసీల్దార్ కార్యాలయంలో భూపాలపల్లి మండలంలోని గడ్డిగానిపల్లి సింగరేణి భూసేకరణ, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, ప్రతిపాదనల ఎంక్వయిరి అమలుపై సంబందిత అధికారులతో సమీక్ష నిర్వహించి రికార్డులు, ఫోటోలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గడ్డిగానిపల్లిలో 551 ఇండ్లు ముంపుకు గురవుతున్నాయని అధికారులు రూపోందించిన ప్యాకేజి నిర్ణిత ప్రోఫార్మాలో తయారు చేసిన నివేదికకు సిస్టమ్‌లో ఎంట్రి చేసిన డేట్‌కు అప్లోడ్ చేసిన పోటోలకు తేడాలు ఉన్నట్లు గుర్తించారు. గడ్డిగానిపల్లిలో మరో సారి క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి అర్హులను మాత్రమే ఎంపిక చేయాలని, మరో మూడు రోజులలో ఎటువంటి పోరపాట్లు లేకుండా నివేదిక తయారు చేయాలని, లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ ఎండి ఇక్బాల్, అధికారులు పాల్గొన్నారు.

# విధినిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించండి

-కేసుల సత్వర పరిష్కారానికి కృషిచేయండి- ఎస్‌హెచ్‌వోలు, సిబ్బందికి పలు సూచనలు -మధిర సర్కిల్‌లో పర్యటించిన సిపి విష్ణువారియర్





మధిర,మే10(ప్రభాతవార్త

సరిహద్దు ప్రాంతాలలో అప్రమత్తంగా ఉండడంతో పాటు కేసుల సత్వర పరిష్కారానికి కృషిచేయాలని ఖమ్మం పోలీస్‌కమీషనర్ విష్ణు ఎస్.వారియర్ ఆదేశించారు. బుధవారం ఆయన మధిర సర్కిల్‌లో పర్యటించారు. తొలుత ఎర్రుపాలెం పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళిన ఆయన అక్కడ కొత్తగా మంజూరైన పెట్రోలింగ్ వాహనాన్ని ప్రారంభించి మొక్కలు నాటారు. అనంతరం స్టేషన్‌తో పాటు పరిసరాలలో పరిశీలించిన ఆయన ఆతరువాత స్టేషన్ రికార్డులను తనిఖీచేసారు. ఎర్రుపాలెం పిఎస్ పరిధి అంతరాష్ట్ర సరిహద్దు కలిగి ఉన్నందున అన్ని వేళల్లో అప్రమత్తంగా ఉండాలని, వాహనాల తనిఖీలు, చెక్‌పోస్ట్‌ల వద్ద నిఘాను ఉంచాలన్నారు. అలాగే ప్రతి గ్రామంలో, మండల కేంద్రంలోని అన్ని కూడళ్ళలలో సిసికెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడాలని ఎస్‌హెచ్‌వో ఎం.సురేష్‌ను ఆదేశించారు. స్టేషన్‌లో పనిచేస్తున్న సిబ్బందిని వారి సమస్యలుంటే చెప్పాలని కోరారు. అనంతరం ఆయన మధిరరూరల్ పోలీస్‌స్టేషన్ కు సంబందించి ఖాజీపురం పాలిటెక్నిక్ కళాశాల ప్రాంతంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న భవన నిర్మాణ పనులను సిపి పరిశీలించారు. ఈప్రాంతంలో చేపట్టవలసిన పనులు, ఏర్పాట్లపై సిఐ వద్దేపల్లిమురళి,రూరల్ ఎస్ఐ కె.శ్రీధర్‌లకు పలు సూచనలు చేసారు. మధిరరూరల్ పోలీస్‌స్టేషన్ ప్రస్తుతం తాత్కాలికంగా పట్టణంలోని ఒక్రైమరీస్కూల్‌లో కొనసాగుతున్న సంగతి విదితమే. ఈమేరకు త్వరితగతిన కొత్తభవనాన్ని పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని సిపి ఆదేశించారు. కాగా సిపి మధిర సర్కిల్ పరిధిలోని మధిరటౌన్ పిఎస్‌ను సందర్శించాల్సి ఉండగా,అనివార్యకారణాలతో వాయిదా పడినట్లు తెలిసింది. ఈపర్యటనలో సిపి వెంట వైరా ఎసిపి రెహ్మాన్,మధిర సిఐ వద్దేపల్లిమురళి,ఎర్రుపాలెం,మధిర రూరల్ ఎస్ఐలు ఎం.సురేష్,కె.శ్రీధర్ ఉన్నారు.

## పేద ప్రజలకు అండగా ఎర్రజెండా



అశ్వారావుపేట రూరల్, మే 10 ప్రభాతవార్త:

పేద ప్రజలకు అండగా ఉంటూ ఎర్రజెండా పోరాటాలు నిర్వహిస్తుందని సిపిఐ మండల కార్యదర్శి గన్నెన రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం పట్టణ సమీప మెరుపుకాలనీలో శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రజెండా ఎక్కడ రెపరెపలాడుతుందో అక్కడ పేద ప్రజలు ప్రశాంతంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ రఫీ, కృష్ణమూర్తి, సత్యనారాయణ, చీపుర్ల సత్యవతి, షేక్ రిజ్వాన, మెరుపు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న మండల వాసి

దమ్మపేట, మే 10 ప్రభాతవార్త:



పోలీస్ శాఖలోని పలు కేటగిరిలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు హైదరాబాద్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో హోంశాఖ మంత్రి మహమద్ అలీ, డిజిపి అంజనీ కుమార్‌ల చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు. వీరిలో దమ్మపేట మండలానికి చెందిన శ్రీరాముల మోహన్‌కుమార్ ఉన్నారు. మండల పరిధిలోని పట్వారిగూడెం గ్రామానికి చెందిన శ్రీరాముల మోహన్‌కుమార్ పోలీస్ శాఖలో పంజాగుట్ట ఎసిపిగా విధులు నిర్వహిస్తున్నారు. అత్యుత్తమ సర్వీసులు అందించే పోలీస్ అధికారులకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక అవార్డులు అందిస్తుండగా మోహన్‌కుమార్‌కు సురక్ష సేవా పథకం దక్కింది. మండల వాసికి ఉత్తమ పురస్కారం రావడం పట్ల మండల వాసులు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## గ్రామ దీపికలకు మద్దతు తెలిపిన టిడిపి

దమ్మపేట, మే 10 ప్రభాతవార్త:



పలు న్యాయమైన డిమాండ్‌ల సాధనకై గత 24 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామ దీపికల సమ్మెకు అశ్వారావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి కాట్రం స్వామిదొర బుధవార సంఘీభావం తెలిపారు. దీక్షా శిబిరాన్ని సందర్శించి ఆయన వారికి మద్దతు తెలుపుతూ మాట్లాడుతూ విఓఎల న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం గుర్తించి పరిష్కరించాలని వారికి కనీస వేతనం రూ.26వేలు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి వలీపాషా, నార్లపాటి శ్రీనివాసరావు, పల్లెల గాంధీ పాల్గొన్నారు.

## కొడవటిమెట్టలో కంటి వెలుగు ప్రారంభం

తల్లాడ, మే 10, ప్రభాతవార్త



మండల పరిధిలోని కొడవటిమెట్ట (రెడ్డిగూడెం) గ్రామంలో బుధవారం సర్పంచ్ బద్దం నిర్మల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామస్థులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, వైద్యాధికారి డాక్టర్ రత్నమనోహర్, వైరా మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, డాక్టర్ శ్రీకాంత్, బద్దం కోటిరెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ కె. పెద్ద పుల్లయ్య, పంచాయితీ కార్యదర్శి నర్సింహారావు, ఎఎన్ఎం శారద, అరుణిమ తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో సత్తా చాటిన బాల భారతి విద్యార్థులు



తల్లాడ, మే 10, ప్రభాతవార్త

ప్రభుత్వం బుధవారం ప్రకటించిన ఎస్ఎస్‌సి ఫలితాల్లో బాలభారతి విద్యాలయంకు చెందిన విద్యార్థులు మొదటి స్థాయిలో సత్తా చాటారు. పదికి పది జిపిఏను ఉంగరాల నరేంద్రకుమార్, పసుమర్తి యోగిత, వివిఎల్. తేజశ్విని, గాదె ప్రశాంత్, కటికి పూజితలు సాధించగా, 9.8, 9.7 జిపిఏలు సాధించటం పట్ల ఎంఈఓ ఎన్. దామోదర్ ప్రసాద్, కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ విద్యార్థులను అభినందించారు.

**ఉత్తమ ఫలితాలతో యూనివర్శల్ విద్యాలయం...**



10వ తరగతి పరీక్షా ఫలితాలలో స్థానిక యూనివర్శల్ విద్యాలయం విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. షేక్ మునీర్ 9.7 జిపిఏ పాయింట్లతో మండలంలో రెండవ స్థానంలో నిలిచాడు. 38 మంది విద్యార్థులకు 14 మంది విద్యార్థులు 9 జిపిఏ పాయింట్లు సాధించారు. నూరు శాతం ఉత్తీర్ణతకు కృషిచేసిన ఉపాధ్యాయులను, విద్యార్థులను యూనివర్శల్ విద్యాలయం యాజమాన్యం అభినందించారు.

## గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

అశ్వారావుపేట రూరల్, మే 10 ప్రభాతవార్త:

పెదవాగు ప్రాజెక్టులో గల గిరిజన సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బి రోజ తెలిపారు. కళాశాలలో బాటనీ 1, జువాలజీ 1, ఫిజిక్స్ 2, కంప్యూటర్ సైన్స్ 1, కెమిస్ట్రీ 1 పోస్టులకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## అనాద మృతదేహానికి అంత్యక్రియలు

మధిరటౌన్,మే10(ప్రభాతవార్త



మధిర పట్టణంలోని ఎస్సీకాలనీ ప్రాంతంలో గత కొంతకాలంగా ఒంటరిగా జీవనం సాగిస్తున్న ధనలక్ష్మి(45)మంగళవారం రాత్రి తన ఇంటిలో మృతిచెందింది. ఈమెకు ఎవరూ లేకపోవడంతో దాతల సహకారంలో పట్టణానికి చెందిన ఆర్‌కె రెస్క్యూటీం బాద్యులు దోర్నాల రామకృష్ణ, జ్యోతి, ఆదర్శఫౌండేషన్‌కు చెందిన మోషే,సామాజికసేవకుడు మునుగోటినరసింహారావుల సహకారంతో బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు.

## వైఎస్సార్‌టిపి సీనియర్ నాయకుడు మృతి

మధిరటౌన్,మే10(ప్రభాతవార్త



వైఎస్సార్ టిపి మధిర నియోజకవర్గ అధికారప్రతినిధి సీనియర్ నాయకుడు వర్రెమరియదాసు(65) బుధవారం ఆయన స్వగృహంలో తుదిశ్వాసవిడిచారు. ఈయన గత కొంతకాలంగా అనారోగ్యకారణాలతో ఇంటివద్దనే చికిత్స పొందుతున్నప్పటికీ పార్టీ కార్యకలాపాలలో బాద్యతాయుతంగా వ్యవహిరంచే వారని, ఆయన మృతి పార్టీకి తీరనిలోటని పార్టీ జిల్లా ఎస్సీసెల్ కన్వీనర్ మద్దెలప్రసాద్, నియోజకవర్గ ఇంఛార్జ్‌దొంతమాలకిశోర్‌కుమార్ , దేవంబొట్ల శ్రీనివాసశాస్త్రి, కొప్పులశ్రీనివాసరావు తదితరులు పేర్కొన్నారు. దాసు మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న పలువురు నాయకులు ఆయన పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రఘాడ సంతాపాన్నిసానుభూతిని వ్యక్తంచేసారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## రెండు మోటారు సైకిళ్లు ఢీ : వ్యక్తి మృతి

కారేపల్లి, ప్రబాతవార్త, మే 10



ఇల్లందు- ఖమ్మం రహాదారి మార్గంలో సీతారాంపురం బస్టాండ్ వద్ద బుధవారం ఎదురెదురుగా వచ్చిన రెండు మోటారుసైకిళ్లు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. సీతారాంపురంకు చెందిన మూడు కిషన్ ఖమ్మం వైపు నుండి సీతారాంపురంకు వస్తుండగా సీతారాంపురం నుండి ఖమ్మం ప్రదాన రహదారిపైకి రాగా రెండు మోటారుసైకిళ్లు ఢీకొన్నాయి ఈ ఘటనలో మూడు కిషన్ రోడ్డుపై పడిపోవటంతో తలకు బలమైన గాయాలు కాగా ఖమ్మం ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స పొందుతున్న క్రమంలో కిషన్ నాయక్ మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. కారేపల్లి ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## హోం మంత్రిచే హెడ్ కానిస్టేబుల్‌కు సన్మానం



తల్లాడ, మే 10, ప్రభాతవార్త

తల్లాడ పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న కె. ఆంజనేయులు హోం మంత్రి మహిమూద్ అలీ, డిజిపి అనిల్‌కుమార్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందినప్పుడు చేయాల్సిన సన్మాన కార్యక్రమం ఎప్పుడో చేయాల్సి ఉండగా ప్రభుత్వం సెంట్రల్ మోడల్ యాంత్రిక సురక్ష సేవా పథకం పేరుతో అవార్డు అందజేశారు.




# గురుకుల పాఠశాల విద్యార్థులు ఉత్తీర్ణత శాతాన్ని వివరించిన ఐటిడిఏ పీవో

భద్రాచలం ప్రభాతవార్త:

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థులు యొక్క పరీక్ష ఫలితాలు బుధవారం విడుదల అయ్యాయని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ బుధవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమపాఠశాలలో బాలురు 912 మంది, బాలికలు 924 మంది, టోటల్ 1836 మంది పరీక్షలు రాయగా 638 మంది బాలురు, 774 మంది బాలికలు, మొత్తం 1412 మంది పాసయ్యారని, ఫెయిల్ అయిన వారిలో బాలురు 274 మంది, బాలికలు 150 మంది కాగా బాలురు 70%, బాలికలు 84%



రిజల్ట్ వచ్చిందని, ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులు 226 రాయగా 160 మంది పాసయ్యారని, 106 మంది ఫెయిలయ్యారని, బాలురు 60%, బాలికలు 60% , బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో 37 మంది పరీక్షలు రాయగా 35 మంది పాసయ్యారని, ఇద్దరు ఫెయిల్ అయ్యారని, 95% పర్సంటేజ్ వచ్చిందని, గ్రాండ్ టోటల్ 2139 మంది గిరిజన విద్యార్థులు పరీక్షలు రాయగా 1607 మంది టోటల్గా పాస్ అయ్యారని, 532 మంది ఫెయిలయ్యారని, టోటల్గా 75% రిజల్ట్ వచ్చిందని, అలాగే 10/10 రిజల్ట్ వచ్చిన ఆశ్రమ పాఠశాలలు డి గొల్లగూడెం, అంకంపాలెం, పార్కలగండి, శంభుని గూడెం, మామ కన్ను, కాచేనపల్లి, మర్కోడు, రొంపేడు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు 10/10 రిజల్ట్ సాధించారని ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలుపుతున్నట్లు పీఓ తెలిపారు.

## ఎస్ఎస్‌సీ ఫలితాల్లో మండల టాపర్‌గా నిలిచిన డింపుల్ స్వప్న

### -ద్వితీయ స్థానంలో ఆర్. అక్షయ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన ఎస్ఎస్‌సీ పరీక్షల ఫలితాలలో దుమ్ముగూడెం మండలానికి ఎం.డింపుల్‌స్వప్న 9.7 జీపీఏ మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. నర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డింపిల్ స్వప్న 10వ తరగతి చదివింది. అలాగే తూరుబాక గ్రామానికి చెందిన ఆర్.అక్షయ 9.5 జీపీఏ మార్కులతో దుమ్ముగూడెం మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. దుమ్ముగూడెం మండలంలోని 598 మంది విద్యార్థులు ఎస్ఎస్‌సీ పరీక్షలు రాయగా 421 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని 177 మంది విద్యార్థులు పరీక్షలలో ఫెయిల్ అయినట్లు దుమ్ముగూడెం ఎంఈవో సమ్మయ్య తెలిపారు. 70 శాతం దుమ్ముగూడెం మండలంలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన విలేకర్లకు తెలిపారు.

## జూనియర్ కార్యదర్శుల సమ్మెకు మద్దతు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



గత 13 రోజులుగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా కేంద్రంలో సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు దుమ్ముగూడెం మండల ఎంపీహెచ్‌డబ్ల్యూ (మల్టీపర్పస్ వర్కర్), గ్రామపంచాయతీ వర్కర్స్



యూనియన్ సంఘీభావం, మద్దతు తెలిపింది. జిల్లా కేంద్రంలో సమ్మె చేస్తున్న జూనియర్ కార్యదర్శుల సమ్మె శిబిరాన్ని వారు బుధవారం సందర్శించి సంఘీభావం తెలిపారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు. పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు తోకల రమేష్, కల్లూరి వెంకటేష్, ఇర్ప రామకృష్ణ, కల్లూరి కామరాజు, సోడి రమేష్, ఇరకం వీరస్వామి, కల్లూరి సునీత, సోంది జానకి, తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సమస్యలు పరిష్కరించండి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం గ్రామంలో గత మూడు సంవత్సరాలుగా మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సరఫరా అందక ప్రజలు మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నారని సంబంధిత అధికారులు మంచినీటి సమస్యను పరిష్కరించాలని దుమ్ముగూడెం బహుజన సమాజ్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మిషన్ భగీరథ ఏఈ, నర్సాపురం సర్పంచ్ శివరామకృష్ణకు బుధవారం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. మండలంలోని నర్సాపురం గ్రామంతో పాటు మంచినీటి సౌకర్యం అందని గ్రామాలను గుర్తించి ప్రజలకు మంచినీటిని అందించాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొప్పుల నారాయణ, పొడుతూరి రవీంద్రప్రసాద్, కనుకుసాగర్, కనుకు వెంకటరామయ్య, కనుకు నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగ గ్రంథాన్ని పంపిణీ చేయాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భారతదేశంలో, తెలంగాణ రాష్ట్రంలో భారత రాజ్యాంగం ద్వారా మాత్రమే ప్రజలకు అన్ని హక్కులు కల్పించబడుతున్నాయని, అటువంటి భారత రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతి పౌరుడికి అందించాలని ధర్మసమాజ్ పార్టీ దుమ్ముగూడెం మండల కమిటీ ఇంచార్జ్ సతీష్ మహరాజ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయం వద్ద ఇంచార్జ్ తహసిల్దార్ ప్రతాప్‌కు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం ధర్మసమాజ్ పార్టీ నాయకులు మాట్లాడుతూ .. భారత రాజ్యాంగం గురించి 90 శాతం మంది ప్రజలకు తెలియదని, దీనికి కారణం ప్రభుత్వాలు భారత రాజ్యాంగాన్ని ప్రచారం చేయకపోవడం వల్ల ప్రజలకు రాజ్యాగం గురించి తెలియడం లేదని అన్నారు. ప్రభుత్వాలు స్పందించి ప్రతి పౌరుడికి ఉచితంగా భారత రాజ్యాంగ గ్రంథాన్ని పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు చంటి మహారాజ్, రామకృష్ణదొర, రాంచరణ్, తేజ మహరాజ్ కార్తీక్‌మహరాజ్, కిరణ్, మురళి, శ్రీకాంత్, తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఫలితాలు సాధించిన క్రాంతి విద్యాలయం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన 10వ తరగతి ఫలితాల్లో క్రాంతి విద్యాలయం విద్యార్థులు విజయ ఢంకా మ్రోగించారు. సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించి తల్లిదండ్రులతో శభాష్ అనిపించు కున్నారు. పాఠశాలకు చెందిన ముత్యాల శ్రీభాగ్య 9.8 జీపీఏ, చింతాడి శివసాయికౌశిక్ 9.8 జీపీఏ, ఆచంటి దోస్విత 9.7 జీపీఏ, మాచినేని శ్రీశృతి 9.5 జీపీఏ, చెన్నం సాయిమాన్విత 9.3 జీపీఏ,కాకడవు పూజిత 9.3 జీపీఏ,పాటి నిరీష్ 9.0 జీపీఏ, చేలే రామ్‌చరణ్ 9.0 జీపీఏలతో పాటు పాఠశాలలో విద్యార్థులందరూ మంచి ఫలితాలు సాధించారు. ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ సోమరౌతు శ్రీనివాసరావు, కరస్పాండెంట్ సమత, ప్రిన్సిపల్ అనురాధ, అడ్మినిస్ట్రేషల్ డీన్ శిల్ప, ఉపాధ్యాయులందరూ అభినందించారు. రాబోయే రోజుల్లో సాధారణ విద్యార్థులను అసాధారణ విద్యార్థులుగా తీర్చిదిద్దడమే పాఠశాల యొక్క లక్ష్యం అని సమతా శ్రీనివాసరావు పేర్కొన్నారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ సోమరౌతు శ్రీనివాసరావు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీసుల అదుపులో గూడెం స్వర్ణ వ్యాపారి

కొత్తగూడెం క్రైం, మే 10 - ప్రభాతవార్త:

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని ప్రధాని రహదారి వెంట ఎంజీరోడ్‌లో ఉన్న ఒ ప్రముఖ బంగారు దుకాణం (లక్ష్మీ జ్యువెలరీ) యజమానిని మహబూబాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. తాజాగా మైబాద్ పోలీసులు ఒక దొంగని అదుపులోకి తసీఉకొని విచారించిన నేపధ్యంలో తాను దొంగలించిన 250 గ్రాముల బంగారాన్ని కొత్తగూడెం గణేష్ టెంపుల్ ఏరియాలో ఉన్న శ్రీలక్ష్మీ జువెలరీలో అమ్మినట్లు పోలీసులకు తెలిపారు. ఎవరో దొంగ ఇచ్చిన సమాచారంతో మహబూబాబాద్ పోలీసులు బంగారం రికవరీ నిమిత్తం కొత్తగూడెం చేరుకొని సదరు షోరూంను తనిఖీ చేయగా కనీసం సీసీ కెమేరాలు లేకపోవడంతో కనీసం సీసీ కెమేరాలు లేకపోవడంతో యజమాని మీద అనుమానం బలపడ్డ పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.

## మైనార్టీ రుణాల కోసం ఇంటర్వ్యూలు

భూపాలపల్లి, మే10, ప్రభాతవార్త

మైనార్టీ కార్పోరేషన్ ఆధ్వర్యంలో 2022=23 ఆర్థిక సంవత్సరంకు గాను ఓబియంయంయస్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న క్యాటగిరి 1,2 నిరుద్యోగ యువతి యువకులకు స్వయం ఉపాధి రుణాల అందించటం కోసం ఈ నెల 15న ఇంటర్వ్యూలు నిర్వహించటం జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ అనిల్‌కుమార్ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు బ్యాంకర్లచే ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నందున దరఖాస్తు చేసుకున్న వారంతా అప్లికేషన్ ఫాం, పాస్‌పోర్ట్, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, బ్యాంకు బుక్, కులం, ఆదాయం, నివాస ధృవీకరణ పత్రాల జిరాక్స్‌లతో హాజరు కావాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో 85.81శాతం ఉత్తీర్ణత

### - 10 జిపిఎలతో సత్తాచాటిన మడుపల్లిస్కూల్- ప్రయివేటు బడుల్లో99.41శాతం

మధిర,మే10(ప్రభాతవార్త

బుధవారం విడుదలైన పదోవతరగతి పరిక్షా ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 85.81శాతం ఉత్తీర్ణతను సాధించారు. అలాగే ప్రయివేటు విద్యాసంస్థలు 99.41శాతం ఉత్తీర్ణతను సాధించి మెరుగైన ఫలితాలను అందుకున్నాయి. మండలంలో ఉన్న మూడు ప్రభుత్వ ఉన్నతపాఠశాలలు, 11జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో మొత్తం 451మంది విద్యార్థులు పరిక్షలకు హాజరుకాగా,వీరిలో387 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మండల పరిధిలోని మడుపల్లి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు 51మంది పరిక్షకు హాజరుకాగా47మంది ఉత్తీర్ణులు అయ్యారు వీరిలో 4గురు విద్యార్థులు 10జిపిఎ మార్కులను సాధించి ఎప్పటిలాగే పాఠశాలను ప్రథమస్థానంలో నిలిపారు. ఈపాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల చూపిన శ్రద్ధకు ఈఫలితాలు ప్రతిఫలాన్నిచ్చాయని చెప్పవచ్చు. మిగిలిన పాఠశాలల్లో అత్యధికశాతం ఫలితాలను (97.44)ను సిరిపురం పాఠశాల సాధించగా, అత్యధికంగా 9.7 జిపిఎతో దెందుకూరు స్కూల్,ఉత్తీర్ణతాశాతంతో పాటు జిపిఎ మార్కులను సాధించడంతో జిలుగుమాడు పాఠశాల చివరిస్థానంలో నిలిచింది. కాగా మండల కేంద్రంలో ఉన్న 7ప్రయివేటు పాఠశాలలలో 339మంది విద్యార్థులు పరిక్షలు రాయగా,337మంది ఉత్తీర్ణులయ్యారు. వీటిలో నూరుశాతం ఫలితాలతో పాటు 6గురు విద్యార్థులు 10జిపిఎతో శ్రీచైతన్య తొలిస్థానంలో, 98.82 శాతం ఉత్తీర్ణతతో భరత్‌విద్యాసంస్థల విద్యార్థులు, శ్రీనిధివిద్యార్థులు చెరో ఇరువురు విద్యార్థులకు 10జిపిఎను సాధించుకున్నాయి. అలాగే నూరుశాతం ఫలితాలతో పాటు ఒక్కోవిద్యార్థికి 10జిపిఎను మిలీనియం, నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు సాధించారు. ఈఏడాది విద్యార్థులకు సంబందించి పరిక్షాపత్రాల లీకేజితో నెలకొన్న పరిస్థితులు, ఇతరత్రా నూరుశాతం సిలబస్‌తో కూడిన ప్రశ్నాపత్రాలతో పరిక్షలు నిర్వహించిన క్రమంలో అటు ప్రభుత్వ,ఇటు ప్రయివేటు విద్యార్థుల విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధించడం గమనార్హం. ఉత్తీర్ణులై విద్యార్థినీవిద్యార్థుకు ఎంఇవో వై.ప్రభాకర్‌తో పాటు ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయసంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.

# పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్

### -నూతనంగా నిర్మించిన పార్కింగ్ షెడ్‌ను ప్రారంభించిన సీపీ





ఎర్రుపాలెం ప్రభాతవార్త:

వైరా డివిజన్ పరిధిలోని ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ సందర్శించారు. బుధవారం ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పోలీస్ కమీషనర్ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, పరిసరాలు, రికార్డులను పరిశీలించారు. శాంతిభద్రతలు, నేరాల నియంత్రణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకొని తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. కేసుల నమోదు విషయంలో తత్సారం చేయవద్దన్నారు. అదేవిధంగా విధి నిర్వహణలో రోల్ క్లారిటీ ఉండాలని, అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తూ పోలీసు వ్యవస్థపై మరింత నమ్మకాన్ని పెంచాలన్నారు. 5ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్‌లో స్టేషనరీ విభాగం పరిశుభ్రంగా ఉంచాలని అదేవిధంగా అవసరమైన రికార్డులు, వస్తువుల క్రమపద్ధతిలో పెట్టడం, పరిసరాలలో సురక్షితమైన, ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్‌ను మరమ్మత్తులు చేయాలని, ఇటీవల పోలీస్ కమీషనర్ ఆదేశించడంతో అధునిక సౌకర్యాన్ని జోడించి మరమ్మత్తులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రహెమాన్, మధిర సిఐ మురళి, ఎస్సై సురేష్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# భూసార పరీక్షలను అన్నదాతలు చేయించుకోవాలి

### -మట్టి నమూనాల సేకరణపై అవగాహన- నకిలీ విత్తనాల పట్ల జాగ్రత్త- అపరిచిత వ్యక్తుల వద్ద విత్తనాలను కొనుగోలు చేయవద్దు

కామేపల్లి, మే 10 ప్రభాతవార్త:

భూసార పరీక్షలను అన్నదాతలు విధిగా చేయించుకోవాలని ఏవో బి.తారాదేవి కోరారు.బుధవారం కామేపల్లి మండలం

నెమలిపురి గ్రామంలో రైతులతో బుధవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి రాబోయే వానాకాలంలో సాగుకు సమాయత్తంలో భాగంగా మట్టి నమూనాల సేకరణ, భూసార పరీక్ష వలన లాభాలు, వేసవికాలంలో లోతు దుక్కులు, పచ్చిరొట్ట ఎరువులు వాడకం, అపరిచిత వ్యక్తుల వద్ద నుంచి ఎటువంటి విత్తనాలను కొనుగోలు చేయరాదని, తప్పనిసరిగా లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని,విత్తన కోనుగోళ్ళలో జాగ్రత్తలు వహించాలనికోరారు.రైతు బంధు, రైతు భీమా, పీఎం కిసాన్ లబ్దిదారులందరూ ఈ కేవైసీ రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చారు.నెమలిపురి రెవిన్యూ పరిధిలో భూక్యా మోహన్ రైతు పొలంలో మట్టి నమూనాలు తీయు విధానంపై మెళకువలు గురించి రైతులకు డెమోనస్ట్రేషన్ విధానం చేసి చూపించి అవగాహన కల్పించారు.

**- భూసార పరీక్ష ఎందుకు చేయించుకోవాలి...?**

భూమిలోని మృత్తికలోని భౌతిక, రసాయనిక పరిస్దితులను విశ్లేషణ చేసుకుని పంటకు మోతాదు ప్రకారం ఎరువులు వాడకం కొరకు భూసార పరీక్ష చేయించుకోవాలి.

**- మట్టి నమూనాలు చేయు విధానం....**

పొలంలో"వి" అకారంలో 15 సెంటీ మీటర్లు వరకు పారతో గుంత తీసి అందులో పైపొర నుంచి కింద వరకు ఒక ప్రక్కగా సేకరించాలి, ఇలా సేకరించిన మట్టిలో రాళ్ళు పంట మొదళ్ళు లేకుండా చూసుకోవాలి.ఈ విధంగా ఎకరం విస్తీర్ణంలో 8 నుంచి 10చోట్ల సేకరించిన మట్టిని ఒక దగ్గర చేర్చి బాగా కలిపి 4బాగాలుగా చేయాలి.అందులో ఎదుటి భాగాలను తీసుకుని, మిగతి భాగాలు తీసివేయాలి.ఈ విధంగా చతుర్విధ విభజన పద్ధతిని అనుసరించి అరకిలో మట్టి వచ్చే వరకు చేయాలి.మట్టి సేకరణకు, ఆరబెట్టి నమూనా తయారు చేయుటకు రసాయనిక, సేంద్రియ ఎరువుల సంచులు వాడరాదు.శుభ్రమైన ప్లాస్టిక్ సీట్లను మాత్రమే వాడాలి.మట్టి సేకరణకు కొరకు మట్టిని సేకరించి సమయంలో ఈ క్రింది తెలుపబడిన ప్రదేశాలలో నమూనాలు సేకరించ రాదు. గట్ల దగ్గరలో, పంట కాలువల దగ్గరలో మట్టిని తీసుకోరాదు.చెట్ల కింద పొలం భాగం నుంచి చెట్టు కింద ఉన్న మట్టిని తీయరాదు.ఎరువులు కుప్పలుగా వేసిన దగ్గర అనగా పశువుల పేడ, కంపోస్టు, వర్మి కంపోస్టు, పచ్చిరొట్ట ఎరువులు ఇలా కుప్పలుగా వేసిన చోట నమూనాని సేకరించరాదు.ఎప్పుడు నీరు నిలబడే పల్లపు ప్రాంతాలలో మట్టిని సేకరించ రాదు.

**- నమూనా సేకరణలో మెళకవలు....**

పొలంలో వాళ్ళు ఎక్కువగా ఉన్నప్పుడు దాని ఎత్తు పల్లాలు ప్రాంతాలను వేరుగా విభజించి మట్టి నమూనాలను సేకరించుకోవాలి.పొలంలో అక్కడక్కడ చౌడు ప్రాంతంగా ఉన్నట్లయితే అక్కడ ప్రత్యేకంగా నమూనాను తీసి వేరుగా పరీక్ష కొరకు పంపించాలి.పండ్ల తోటలకు అనువైన నేలలను గుర్తించి వాటి పరీక్ష కొరకు పంటను బట్టి 3 నుండి 6అడుగులు అనగా 1 నుండి 2మీటర్ల లోతు ప్రతి అడుగు కొంత మట్టిని సేకరించి భూసార పరీక్షకు పంపాలి. నమూనాలు సేకరించిన తర్వాత నీడలో గాలికి ఆరబెట్టి తర్వాత మంచి ప్లాస్టిక్ కవర్లో కానీ గుడ్డ సంచులు నింపి తమకు దగ్గరలో ఉన్న రైతు సమాచారాన్ని అందజేయాలి. రైతు యొక్క పేరు, సర్వే నెంబరు, గ్రామం, మండలం వంటి సమాచారాన్ని ఈ మట్టి నమూనా వెంట జతపరచి ల్యాబ్‌లో పరీక్ష కొరకు ఇవ్వాలి.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి తారాదేవి తోపాటు వ్యవసాయ విస్తరణాధికారి కె.ప్రతిభ, గ్రామ సర్పంచ్ భూక్యా విజయమోహన్, రైతులు గుగులోత్ హచ్చా, గుగులోత్ వీరన్న, గుగులోత్ రమేష్, భూక్యా రాంజీ, భూక్య రమేష్, ధారావత్ శ్రీకాంత్, దారావత్ హరి, లక్కావత్ చరణ్‌సింగ్, భూక్యా సోనియా, గుగులోత్ వీరన్న పాల్గొన్నారు.




## వీరయ్యపై రేగా కాంతారావు తీరును ఖండిస్తున్నాం



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

దుమ్ముగూడెం మండలం లక్ష్మీపునగరంలో తునికాకు బోనస్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పొదెం వీరయ్యను పినపాక ఎమ్మెల్యే రేగాకాంతారావు దుర్భాషలాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు నియోజకవర్గ నాయకులు గుగులోత్ రవి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయంగా వైస్‌రాజశేఖర్‌రెడ్డి ఆనాడు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి ఎమ్మెల్యేగా చేశారని 2018లో భట్టి విక్రమార్క ముందస్తుగానే ఎమ్మెల్యే టికెట్‌ను ప్రకటించి గెలుపుకు కారణమైన విషయాన్ని విస్మరించావా అన్నారు. కాంగ్రెస్ పార్టీలో గెలిచి స్వలాభం కోసం బీఆర్‌ఎస్ పార్టీలో చేరి నేడు ప్రజల కోసం పాటుపడుతున్న పొదెం వీరయ్యను ఇష్టానుసారంగా మాట్లాడటం ఎంతవరకు సబబో ఆయన విజ్ఞతకే తెలియాలన్నారు. భద్రాచలంలో వరదలు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.వెయ్యికోట్లు, రామాలయ అభివృద్ధికి రూ.100 కోట్లు ఇస్తారని చెప్పారని ముందు వాటిని తీసుకురావడంలో ఉత్సాహం చూపించాలన్నారు. వరదల సమయంలో ఎమ్మెల్యే పొదెం వీరయ్య ప్రజలతోనే ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తూ ఉన్నారని అప్పుడు తమరు ఏమయ్యారని ప్రశ్నించారు. గిరిజనులు పోడు భూముల పట్టాలకై ఆందోళనలు చేస్తుంటే పట్టించుకోని రేగాకాంతారావు బెదిరింపులతో ఏమీ చేయలేరన్నారు. పొదెం వీరయ్య పార్టీలు మారే వ్యక్తి కాదని స్వలాభం కోసం కాళ్లకు మడుగులొత్తే వ్యక్తి కాదన్నారు. అభివృద్ధిపై ప్రశ్నించే వారిపై ఇష్టానుసారంగా వ్యవహరిస్తే కాంగ్రెస్ శ్రేణులు ఊరుకునే ప్రసక్తేలేదన్నారు. ఈ సమావేశంలో బాణాల శ్రీనివాసరావు, పసిక తిరుమల్, ధారావత్ కృష్ణ, గోపాల్, ఆనంద్, కమల, అరవిందస్వామి, జ్యోతి పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్ష ఫలితాల్లో వర్షితకు 10/10 జిపి



వైరా, మే10,ప్రభాతవార్త:

వైరాలో ప్రైవేటు స్కూల్‌లో చదువుతున్న వరసిద్ధివినాయక మందిర సభ్యులు రేచర్ల వెంకటేశ్వర్లు, రమాదేవి దంపతుల కుమారెనత రేచర్ల వర్షిత 2022-23 సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో 10/10జిపి సాధించింది. ఈ సందర్భంగా వరసిద్ధి వినాయక మందిరం బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సభ్యులైన చైర్మన్ పుప్పాల అనంతరామయ్య సెక్రటరీ రంగా సత్యనారాయణ, కోశాధికారి మాదినేని లక్ష్మణరావు, పులి కృష్ణార్జున్‌రావు, మోదుగు లక్ష్మయ్య, నాళ్ళ అప్పారావు, అనుమోలు శ్రీనివాసరావు, బిసి సంఘం అధ్యక్షులు కృష్ణమాచారి, మాదినేని దుర్గాప్రసాద్, రంగా వాసవి, చుండూరి కోటేశ్వరరావు, వాణి మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టిన రేచర్ల వర్షిత ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాల అందుకోవాలని, తల్లిదండ్రుల పేరు నిలబెట్టారని అన్నారు.

## కంటి పరీక్షలు చేయించుకోవాలి

**కామేపల్లి, మే 10 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు కంటి వెలుగు శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకోవాలని కొమ్మినేపల్లి సర్పంచ్ మూడ్ దుర్గాజ్యోతి,ఎంపిటిసి బోడేపూడి అనురాధ,ఉపసర్పంచ్ కొమ్మినేని శ్రీనివాసరావు,కొండాయిగూడెం సొసైటీ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావుకోరారు.బుధవారం పండితాపురంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడారు.అందరికీ వెలుగులు అందించటమే కంటి వెలుగు ప్రధాన లక్ష్యం అన్నారు.




## అభివృద్ధి పేరుతో పేదలను నిర్వాసితులను చేయొద్దు

**- ప్రజల అభీష్టం మేరకు రోడ్డు విస్తరణ చేపట్టాలి**

*కొత్తగూడెం టౌన్, మే 10 - ప్రభాతవార్త:*



అభివృద్ధి పేరుతో విధ్వంసానికి పాల్పడుతూ పేదలను నిర్వాసితులను చేయడాన్ని సహించబోమని, ప్రజల అభీష్టం మేరకు రోడ్డు విస్తరణ చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. ప్రగతినగర్‌లో రోడ్డు విస్తరణ ప్రాంతంలో బుధవారం సీపీఐ బృందం పర్యటించి బాధితులను కలుసుకొని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధిని ఎవరు అడునడకోరని, అయితే ఆ అభివృద్ధి పేద ప్రజలను రోడ్డుపాలు చేసే విధంగా ఉందన్నారు. 30 ఫీట్లకే రోడ్డు విస్తరణ పరిమితం చేస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెలేనయ పనులు ప్రారంభమైనప్పటికీ నోరుమెదకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పి.సత్యనారాయణ చారీ, స్థానికులు పరమేష్, స్వామిలు పాల్గొన్నారు.

## సేఫ్టీ మేనేజ్‌మెంట్‌పై అవగాహన

*కొత్తగూడెం, మే 10 - ప్రభాతవార్త:*



సేఫ్టీ మేనేజ్‌మెంట్‌ప్లాన్‌లో భాగంగా రోల్, రెస్పాన్సిబిలిటీ ఆఫ్ మానిటర్ అండ్ ఇంప్లిమెంటర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హెచ్‌వోడీ టి.శ్రీకాంత్ అధ్యక్షతన ఏరియా వర్క్‌షాప్‌లో ఉద్యోగులకు ఎస్‌ఎంపీ పై అవగాహన కల్పించారు. డీవైజీఎం గోపాలరావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు మాట్లాడుతూ... ప్రతీ ఉద్యోగి ఇంటి నుంచి డ్యూటీకి బయల్దేరినప్పుటి నుంచి డ్యూటీలో పని ప్రదేశాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అజాగ్రత్తగా ఉండే ఏమవుతుందో వివరించారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ శ్రీనివాసరావు, వర్క్‌షాప్ ఇంజనీర్లు బోడా శంకర్, అనీల్, ఉపేందర్‌బాబు, పిట్ కార్యదర్శి ఎండీ సత్తార్‌పాషా, పొదిల శ్రీనివాసరావు, రవి, వెంకట్రాం, భానుచందర్, యాకుబుద్దీన్, సామ్యూల్ సుధాకర్, అల్లి విల్సన్, ఆర్‌సీ రెడ్డి, ఖాజా పాషా, అజ్గర్ ఆలీ పాల్గొన్నారు.

## జీఎంకు స్వాగతం పలికిన కాపుకృష్ణ

*కొత్తగూడెం టౌన్, మే 10 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం జక్కం రమేష్ విదేశీ పర్యటనను ముగించుకొని తిరిగి వచ్చిన సందర్భంగా వారికి స్వాగతం తెలియజేస్తూ బొకే అందజేసి శాలువతో సన్మానించారు. టీబీజీకేఎస్ 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, సెంట్రల్ కమిటీ మెంబర్ మురాద్, జీఎం కమిటీ మెంబర్ బూటిక రాజేశ్వరరావులు పాల్గొని శాలువ కప్పి సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించారు. మార్చి నెలలో విదేశీ పర్యటనకు వెళ్లిన ఆయన క్షేమంగా పర్యటన ముగించుకొని వచ్చి విధుల్లో చేరిన సందర్భంగా అభినందనలు తెలిపారు.

# ఉస్మానియా మైనింగ్ విద్య నిర్వహణకు సింగరేణి సహకారం

**- రూ.3 కోట్ల డిపాజిట్‌తో చైర్ ప్రొఫెసర్ కింద మైనింగ్ ఇంజనీరింగ్ కాలేజీ లెక్చరర్లకు వేతనాలు చెల్లింపు**

**- ఉస్మానియా యూనివర్సిటీ ప్రపంచ స్థాయిలో మరింత ఎదగాలి**

**- ఒప్పంద పత్రాలు మార్చుకున్న సింగరేణి సీఎండీ, వైస్ ఛాన్సలర్**

*కొత్తగూడెం, మే 10 - ప్రభాతవార్త:*




దేశ వ్యాప్తంగా మైనింగ్ రంగం ఎంతో అభివృద్ధి చెందుతున్న నేపధ్యంలో మైనింగ్ ఇంజనీర్ల ఆవశ్యకత ఎంతగానో ఉందని, ఈ నేపధ్యంలో ఉస్మానియా యూనివర్సిటీలో మైనింగ్ విభాగం అభివృద్ధికి సింగరరేణి తనవంతుగా చైర్ ప్రొఫెసర్ ఒప్పంద కార్యక్రమంలో భాగంగా రూ.3 కోట్ల రూపాయల డిపాజిట్లను సమకూర్చిందని సీఎండీ శ్రీధర్ పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో బుధవారం నాడు జరిగని కార్యక్రమంలో ఈ మేరకు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డి.రవీందర్, సీఎండీ శ్రీధర్‌లు కలిసి చైర్ ప్రొఫెసర్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. దీని ప్రకారం మైనింగ్ ఇంజనీరింగ్ కాలేజీలో పనిచేసే ప్రొఫెసర్లకు సింగరేణి అందించిన మూడు కోట్ల రూపాయల డిపాజిట్ ద్వారా వేతనాలు చెల్లిస్తారు. దీనికి అధనంగా మైనింగ్ ఇంజనీరింగ్ విభాగంలో మూడేళ్లపాటు ప్రొఫెసర్లుంగా సేవలందించడానికి ఎంపిక చేసిన ఇద్దరు సీనియర్ సింగరేణి ఇంజనీర్లను కేటాయిస్తూ ఇదే సమావేశంలో సంస్థ సీఎండీ ఉత్తర్వులు అందజేశారు. సీఎండీ శ్రీధర్ మాట్లాడుతూ... వివిధ రంగాల్లో హైదరాబాద్ నేడు అంతర్జాతీయ స్థాయికి ఎదిగిందని, శతాధిక సంవత్సరాల మహోన్నత చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ కూడా అంతర్జాతీయంగా మరింత ఖ్యాతి గడించాలని ఆకాంక్షించారు. తాను కూడా ఉస్మానియా యూనివర్సిటీలో బీటెక్ చేశానని, అనంతరం ఇండియన్ అడ్మినిస్ట్రేటీవ్ సర్వీస్‌కు ఎంపికై ప్రస్తుతం సింగరేణి సీఎండీగా పనిచేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (పా) బలరాం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మండలంలో 63 నుంచి 61 శాతానికి పడిపోయిన ఉత్తీర్ణత శాతం

**- విద్యార్థులకు విద్యను బోధించకుండా ఉపాధ్యాయులు ఆన్‌లైన్ బిజినెస్**

**- ఉపాధ్యాయులపై జిల్లాస్థాయి అధికారులు చర్యలు శూన్యం**

*చంద్రుగొండ, మే 10 - ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు విద్యను ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కోట్ల రూపాయలు వెచ్చించి పాఠశాలలు తీర్చిదిద్ది విద్యను అందించాలని ఉపాధ్యాయులకు లక్షల రూపాయలు జీతాలు ఇచ్చి చదువు నేర్పించాలని రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ చదువు సైతం అందించాలని ఆదేశిస్తూ గత ఏడాది కంటే ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం పెంచాలని ఆదేశాలు జారీ చేసిన అందుకు భిన్నంగా మండలంలో కొందరు ఉపాధ్యాయులు పై స్థాయి అధికారుల ఆదేశాలు తుంగలో తొక్కుతూ విద్యార్థులకు విద్యను అందించకుండా వారికి ఇస్తున్న లక్షల రూపాయలు జీతం చాలదంటూ ఆన్‌లైన్ బిజినెస్ చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ ఆన్‌లైన్ బిజినెస్‌లో బిజీబిజీగా గడపడమే నేడు వెలువడిన పదవ తరగతి పరీక్షల్లో మండలంలోని గత ఏడాది కంటే ఈ ఏడాది 20 శాతం తక్కువ ఉత్తీర్ణత శాతం నమోదు చేసి తేటతెల్లమైంది. మండలంలోని ఐదు ప్రభుత్వ పాఠశాలలతో పాటు ఒక ప్రైవేట్ పాఠశాలలు మొత్తం పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ ఏడాది 232 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, అందులో సెయింట్ జోసెఫ్ హైస్కూల్ పాఠశాలలో 95.25 శాతం ఉత్తీర్ణత సాధించారు. మిగిలిన ప్రభుత్వ పాటశాలల్లో ఉత్తీర్ణత శాతం ఈ విధంగా ఉన్నాయి. జెడ్పీహెచ్‌ఎస్ పోకలగూడెంలో 22 మంది విద్యార్థులకు 18 మంది పాసయ్యారు. చంద్రుగొండ కస్తూర్బాలో 46 మందికి 31 మంది ఉతీనతర్ణులయ్యారు. చంద్రుగొండ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో 101 మందికి గాను 59 మంది ఉతీనతర్ణులయ్యారు. రేపల్లెవాడ హైస్కూల్‌లో 36 మందికి గాను 13 మంది ఉతీనతర్ణులయ్యారు. మద్దుకూరు హైస్కూల్‌లో ఎనిమిది మందికి గాను ఇద్దరు పాసయ్యారు. గత ఏడాది 83 శాతం ఉత్తీర్ణత సాధిస్తే ఈ సంవత్సరం 61.11 శాతమే సాధించడం చూస్తే గత ఏడాది కంటే ఈ ఏడాది 20 శాతం పైగా తగ్గినట్లు తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు చంనరదుగొండ పాఠశాలలో రేణు శ్రీ, డి.సుమంత్‌లు, సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో సీహెచ్ నిఖిత్ ముగ్గురు 9.3 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ ఉపాధ్యాయులపై విద్యార్థుల తల్లిదండ్రులు మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో 100 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో సగానికి పైగా విద్యార్థులు ఫెయిల్ అవ్వడానికి కారణం ముమ్మాటికి ఉపాధ్యాయులే. అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో పాఠశాలల్లో చదువులు బోధిస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల్లో కొందరు ఆన్‌లైన్ బిజినెస్ చేసుకుంటూ విద్యార్థులకు సరైన విద్యను అందించకపోవడమే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం గత ఏడాది కంటే ఈ ఏడాది తగ్గి కళ్లకు కట్టినట్లుగా కనిపిసునతందని తెలిపారు. మండలంలో కొన్ని పాఠశాలల్లో బోధిస్తున్న ఉపాధ్యాయులు బడుగు మూత వేసి విందులు వినోదులలో చిందులేసూనత తేలాడుతున్నట్లు వార్తాపత్రికలు వరుస కథనాలు వెలువడిన జిల్లా అధికారులు అలాంటి ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోకపోవడం జిల్లా విద్యాశాఖ అధికారులపై కూడా మండల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని రాబోయే ఏడాది అయినా విద్యార్థులకు మంచి విద్యను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

# కలెక్టరేట్ ముందు ఎంఆర్‌పిఎస్ ధర్నా

*భూపాలపల్లిరూరల్, మే10, ప్రభాతవార్త*


దళిత బందులో అవినీతికి పాల్పడిన బిఆర్ఎస్ ఎంఎల్ఎలను సస్పెండ్ చేయాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అద్యక్షుడు మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ దళిత బందులో అవినీతికి పాల్పడిన బిఆర్ఎస్ ఎంఎల్ఎలను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని గత కొన్ని



రోజులుగా రిలే నిరాహార దీక్షలు కొనసాగించినప్పటికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోనందున కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టడం జరిగిందని వెల్లడించారు. దళిత బందు పథకంలో దళితుల నుండి డబ్బులు వసూలు చేయరాదని, అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని ప్రకటించి ఎటువంటి చర్యలు లేవన్నారు. అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకునే వరకు ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని విజయ్‌కుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సురేష్, దోర్నాల భరత్, రవితేజ, చింతకుంట్ల కుమార్, శ్రీకాంత్, అంబాల వెంకటేష్, పూర్ణచందర్, గణపతి, రాజు, రాజ్‌కుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆడబిడ్డలకు పెద్దన్నగా సీఎం కేసీఆర్

**- కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వనమా**



కొత్తగూడెం టౌన్, మే 10 - ప్రభాతవార్త: తెలంగాణ ఆడబిడ్డలకు పెద్దన్నగా సీఎం కేసీఆర్ నిలిచారని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. పాత పాల్వంచలోని ఎమ్మెలేనయ నివాసంలో లక్ష్మీదేవిపల్లి మండలానికి చెందిన సుమారు 52 మందికి సంబంధించిన రూ.52 లక్షల చెక్కులను అందించారు. సొసైటీ వైస్ చైర్మన్ మండె వీరహన్మంతరావు, జక్కుల సుందర్‌రావు, ఆత్మకమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, లక్ష్మీదేవిపల్లి సర్పంచ్ తాటి పద్మ, తహసీల్దార్ నాగరాజు, ఆర్ఐలు రాంబాబు, నరసింహారావు, పూర్ణ, కోటా రాంబాబులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎంసెట్ పరీక్ష

సుజాతనగర్, మే 10 - ప్రభాతవార్త:



మండలంలోని వేపలగడ్డలో ఉన్న అబ్దుల్‌కలాం ఇంజనీరింగ్ కళాశాలలో మొదటిరోజు ఎంసెట్ మెడికల్ ఫార్మసీ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. టీసీఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షకు విద్యార్థులను ఉదయం 7.30 గంటల నుంచి మద్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. ఒక్క నిమిషం నిబంధన అమలులో ఉండటంతో విద్యార్థులు ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. ఉదయం పరీక్షకు 125 మందికి గాను 119 మంది, మద్యాహ్నం పరీక్షకు 125 మందికి గాను 120 మంది హాజరయ్యారు. పరీక్ష సందర్భంగా ఎటువంటి అవాంఛణీయ సంఘటనలు జరగకుండా ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చావా లక్ష్మీనారాయణ, డైరెక్టర్ నరసింహారావుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.



# సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా అనుబంధ సంఘాల నూతన కార్యవర్గం ఏర్పాటు

ములకలపల్లి, మే 10 ప్రభాతవార్త :



ములకల పల్లి మండల ంలో జగన్నాధ పురం గ్రామం లో రైతువేదికలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా అనుబ ంధ సంఘాలైన అఖిల భారత ప్రగతిశీల రైతుసంఘం, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం పాల్వంచ డివిజన్ నిర్మాణ జనరల్ బాడీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో రైతుసంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ముద్దా భిక్షం పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రెండు ప్రభుత్వాలు రైతు, కూలీల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. కార్మికులకు అన్నివిధాలుగా సమస్యలు పరిష్కరించకుండా, ఉద్యోగ భద్రత కల్పించకుండా, రైతులకు గిట్టుబాటు ధరలు, కూలీలకు తగిన వేతనం పెంచకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. సమావేశం అనంతరం ఆయా అనుబంధ సంఘాల నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేశారు. రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా కార్యదర్శులు కల్లూరి కిషోర్, అమర్లపూడి రాములు ఈ నూతన కమిటీని 9 మందితో ప్రవేశపెట్టడం జరిగింది. అఖిలభారత రైతుసంఘం అధ్యక్షులుగా వగ్గెల ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా నకిరికంటి నాగేశ్వరరావు, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులుగా కుర్సం ముత్యాలరావు, ప్రధాన కార్యదర్శిగా పోతుగంటి లక్ష్మణ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన ఇరు సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ పార్టీ మా మీద నమ్మకం ఉంచి ఇచ్చిన బాధ్యతను సక్రమంగా అమలుచేసేందుకు చిత్తశుద్ధితో కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా జిల్లా కార్యవర్గ సభ్యులు నూపా భాస్కర్, డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు, ప్రజాపంథా మండల కార్యదర్శి కొర్సా రామకృష్ణ, డివిజన్ నాయకులు వాసం బుచ్చిరాజు, పూనెం రమేష్, మండల కమిటీ సభ్యులు తిమ్మంపేట ఎంపీటీసీ నూపా సరోజిని పాత గంగారం ఎంపీటీసీ మడకం విజయ, నకరికంటి నాగేశ్వరరావు, పుప్పాల నాగేశ్వరరావు, ఒరుగంటి శ్రీను, పద్దం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడమే లక్ష్యం

**- ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ**

**- అభినందనలు తెలిపిన హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు**



కొత్తగూడెం టౌన్, మే 10 - ప్రభాతవార్త: పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలలను సీఎం కేసీఆర్ తీర్చిదిద్దుతున్నారని హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనపర్చారు. సీఎం కేసీఆర్ విద్యారంగంపై చూపిన ప్రత్యేక శ్రద్ధ, కల్పించిన సౌకర్యాలతో, నాణ్యమైన ప్రమాణాల వల్లనే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఇంతటి మెరుగైన ఫలితాలు సాధించారని ఆయన అభిప్రాయ పడ్డారు. గత ఏడాది ఫలితాలతో పోలిస్తే ఈ ఏడాది మెరుగైన ఫలితాలు వచ్చాయని, ఇందుకు దోహదపడ్డ ప్రభుత్వ ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.




# కొమరారం రేంజి పరిధిలో భారీ కలప స్వాధీనం

ఇల్లెందు రూరల్, మే 10 - ప్రభాతవార్త:



మండలంలోని కొమరారం రేంజ్ పరిధిలో వీరాపురం గ్రామంలో రాత్రి వేళ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న డీఆర్‌వో జైరాం తన బృందంతో అనుమానంగా తారసపడిన టాటా మ్యాజిక్ వాహనాన్ని తనిఖీ చేశారు. రూ. 1,07,259 విలువైన టేకు దుంగలను స్వాధీనం పర్చుకున్నారు. ఈ టేకు దుంగలను సత్యనారాయణ పురానికి చేర్చే క్రమంలో టాటా మ్యాజిక్‌లో రవాణాచేస్తున్నటువంటి బాషని నరేష్, సల్ల ఎలమంచ కంట సతీష్‌ని సిబ్బంది పట్టుకున్నారు. దాడి చేసిన వారిలో ఎఫ్ఆర్‌వో శ్రీనివాస్, డీఆర్‌వో జయరాం, ఎఫ్ఎస్‌వో రాజేష్‌లు పాల్గొన్నారు.

# జేబీసీసీఐ పదవ సమావేశంలో వేతన ఒప్పందం పూర్తి చేయడానికి బీఎంఎస్ కృషి

కొత్తగూడెం, మే 10 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే 5 గని కొత్తగూడెం ఏరియాలో మొగిలిపాక రవి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. బీఎంఎస్ కార్యదర్శి, సీపీఆర్ఎంఎస్ ట్రస్టు బోర్డు సభ్యుడు పి.మాధవ్ నాయక్, టి.పవన్‌కుమార్‌లు పాల్గొని మాట్లాడుతూ... వేజ్‌బోర్డు తొమ్మిదో సమావేశంలో జరిగనటువంటి పరిణామాలన్నీ కూడా కార్మికులకు తెలియ జేయడం జరిగిందని, ఈ నెల 19వ తేదీన 10వ సమావేశంలో వేజ్ అగ్రిమెంట్ పూర్తి చేయడానికి బీఎంఎస్ పెద్దన్న పాత్ర పోషించి పూర్తి అయ్యే విధంగా కృషి చేస్తోందని అన్నారు. మొగిలిపాక నరసింహారావు, శ్రీనివాస్, కాదాసి కుమారస్వామి, రాజమౌళి, శ్రీను పాల్గొన్నారు.

# ఏరియా వర్క్‌షాప్‌లో ఈద్‌మిలాప్

కొత్తగూడెం, మే 10 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్‌లో బుధవారం ఈద్ మిలాప్ కార్య క్రమాన్ని నిర్వహి ంచారు. వర్క్‌షాప్ హెచ్‌వోడీ టి.శ్రీకాంత్ అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, జేఐహెచ్ సభ్యుడు ఎండీబాసిద్, ఎండీ గౌస్ మౌలానా పాల్గొని మాట్లాడారు. పవిత్ర దైవ గ్రంథం ఖురాన్‌ను అవతరించిందని, రమదాస్ మాసంలోనే రమదాస్ పండుగకు మరో పేరు ఈద్ ఉల్ ఫిత్ర అని అన్నారు. ఈ నెలలో ముస్లీంలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు, ఫిత్రా, జకాత్, దానధర్మాలు చేస్తుంటారని అన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ అన్నారు. ఇంజనీర్లు శంకర్, అనీల్, ఉపేందర్‌బాబు, పిట్ సెక్రటరీ ఎండీ సత్తార్‌పాషా, పొదిల శ్రీనివాసరావు, ఫోర్‌మెన్ ఇంచార్జి వై.రవి, ఎలక్ట్రికల్ ఫోర్‌మెన్ భానుచందర్, వెంకట్రాం, సీనియర్ అసిస్టెంట్ అల్లి విల్సన్, శామ్యూల్ సుధాకర్, యాకుబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌తోనే అన్నివర్గాల అభివృద్ధి : మంత్రి ఇంద్రకరణ్

## ఆకుల ద్వారా ఆదాయం

## అడవుల సంరక్షణ మనందరి భాద్యత

## తునికాకు కూలీలకు బోనస్

## చెక్కుల పంపిణీ



***కరకగూడెం,ప్రభాతవార్త:***

"లబ్దిదారులకు అటవీశాఖ ఆద్వర్యంలో చేపట్టిన 2016 నుండి 2021 వరకు తునికాకు సేకరణ నికర ఆదాయం బోనస్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి,ప్రభుత్వ విప్.పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు పాల్గొన్నారు"

కొన్ని సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న తునికాకు కూలీలకు ప్రభుత్వం ఎట్టకేలకు బోనస్ డబ్బులు విడుదల చేసింది.మెదట అటవీ శాఖ వారు ఏర్పాటు



చేసిన చెట్లు నాటే కార్యక్రమంలో చెట్టును నాటారు.అనంతరం సభలో ప్రసంగించారు.అడవుల సంరక్షణ మనందరి బాధ్యతగా తీసుకోవాలని,అడవి శాతం పెంపోందడం వల్ల జీవరాశికి ఎంతో ఉపయోగాపడుతుందని రాష్ట్ర అటవీ,పర్యావరణ,న్యాయ,దేవాదాయ శాఖ,మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కరకగూడెం మండలంలో తునికాకు సేకరణ లబ్దిదారులకు అటవీ శాఖ ఆద్వర్యంలో చేపట్టిన 2016 నుండి 2021 వరకు తునికాకు సేకరణ నికర ఆదాయం బోనస్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి,ప్రభుత్వ విప్.పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం శరవేగంగా అభివృద్ధి చెందిదన్నారు.అడవిలో లభించే తునికాకులు కూడా మనకు ఆదాయం సంపాదించి పెడుతున్నాయని అడవిని కాపాడుకోవడం మన బాధ్యత అని తెలిపారు.అడవిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న ఆదివాసులకు అవసరమైన చెట్లను నాటి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.అడవిని కాపాడి భావి తరాలకు మంచి బివిష్యత్తు అందించేందుకు అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారురు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని తెలిపారు.రాష్ట్రంలో జరుగుతున్న అబివృద్ధిని ఆదర్శంగా తీసుకుంటూ పక్క రాష్ట్రాలు మన వైపు చూస్తున్నాయని తెలిపారు.అబ్దిదారుల ఖాతాలో రూ.5 వేల నుండి 90 వేల వరకు నిధులు జమ చేయడం జరుగుతుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 277.88 కోట్లరూపాయలు బోనస్ చెల్లింపు





ప్రక్రియ ద్వారా ఈ కార్యక్రమంలో 50 మందికి చెక్కుల పంపిణీ జరిగిందని,మిగిలిన లబ్దిరులకు నేరుగా వారి ఖాతాల్లోనే బోనస్ డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. 2023వ సంవత్సరం తునికాకు సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 19 జిల్లా 225 యూనిట్లలో తునికాకును అటవీ అభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో అటవీశాఖ విక్రయించటం జరుగుతుందని తెలిపారు. ముఖ్య మంత్రి కేసీఆర్ ఆద్వర్యంలో పొడు రైతులకు పట్టాలు త్వరలో అందజేస్తామన్నారు.



### వేసవిలో ఆకు సేకరణే ఆధారం..
### ఎమ్మెల్యే రేగా కాంతారావు

ప్రభుత్వ విప్,పిపాక శాసన సభ్యులు రేగా కాంతారావు మాట్లాడుతూ..అడవి ద్వారా పండ్లు.ఫలాలు అందుతాయని.అడవిలో ఆకుల ద్వారా ఆదాయం సమకూరు తుందని, అడవిని కాపాడుకుంటే వర్షాలు కూడా పడాతాయని ప్రభుత్వం ఈ సంవత్సరం నుండి తునుకి ఆకు కట్టకు 2.05 రూపాయల నుండి 3 రూపాయలకు పెంచడం చాలా సంతోషంగా ఉందని,బడుగు బలహీన వర్గాల కూలీలకు ఆదాయం పెపొందుతుందని,వేసవిలో ఎక్కువ గిరిజనులు అడవులే ఆదారంగా జీవిస్తుంటారు,అధిక శాతం కుటుంబాలు అటవీ ఉత్పత్తులను విక్రయిస్తూ జీవనోపాది పొందుతుంటారని, వేసవిలో వ్యవసాయ పనులు ఉండక పోవడంతో తునికాకు సేకరణపైనే దృష్టి పెడతారాన్నారు..పినపాక లో నియోజక వర్గంలో మొత్తం 43,616 మంది అబ్దిదారులకు రూ. 33.59 కోట్ల రూపాయల బోనస్ అందజేస్తున్నట్లు తెలిపాంతు.ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు పీసీసీఎఫ్ దోబ్రెల్, సీసీఎఫ్ భీమానాయక్,డిఎఫ్‌వో రంజిత్‌నాయక్,ఎఫ్‌డివో,ఎఫ్ఆర్‌వో తేజస్విని,భద్రాద్రి జిల్లా అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు,ఎంపీపీ రేగా కాళిక.ఎపిటీసి శైలజ.స్థానిక సర్పంచ్ ఊకే రామనాథం.ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

---

## జాతీయ లోక్ అదాలత్‌పై పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం

***కొత్తగూడెం లీగల్, మే 10 - ప్రభాతవార్త:***





వచ్చే నెల 10వ తేదీన జరగున్న జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని బుధవారం జిల్లా కోర్టు కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీసు అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి అన్నారు. రాజీకాదగిన పెండింగ్ క్రిమినల్ కేసులు, ఈ పిటీ కేసుల వివరాలను ఠానాల వారిగా అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి అందరూ సమన్వయంతో పనిచేయాలని, ఈ సారి జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక కేసులను పరిష్కరించకుండా జిల్లాను ఉన్నతస్థానంలో తీసుకురావడం కోసం పోలీసు అధికారులు కృషి చేయాలని తెలిపారు. డీఎస్పీ రెహమాన్, ఏపీపీలు విశ్వశాంతి, లావణ్య, కోర్టు పరిధిలో ఉన్న పోలీసు, ఎక్సైజ్ అధికారులు, లైజన్ ఆఫీసర్ వీరబాబు, హరగోపాల్, కోర్టు కానిస్టేబుళ్లు, న్యాయవాది మెంబు రాజమల్లు పాల్గొన్నారు.



## పది ఫలితాల్లో శ్రీవిద్యా ప్రభంజనం

***లక్ష్మీదేవిపల్లి, మే 10 - ప్రభాతవార్త:***



పదవ తరగతి ఫలితాల్లో శ్రీ విద్యా ప్రభంజనం సృష్టించింది. పదవ తరగతి మార్చి 2023 విద్యా సంవత్సరంలో పరీక్షా ఫలితాల్లో శ్రీవిద్యా స్కూల్ విద్యార్థులు అత్యధికంగా 8 మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించి అగ్రగామిగా నిలిచారు. అంతేకాకు 90 శాతం పైగా విద్యార్థులు 9.0 పైగా జీపీఏ సాధించి శ్రీ విద్యా స్కూల్ కీర్తి పతాకం ఎగురవేశారు. శ్రీవిద్యా విద్యాసంస్థల సీఈవో చైతన్యకృష్ణ మాట్లాడుతూ... ఐఐటీ ఫౌండేషన్, ఒలంపియాడ్ కోర్సులతో పాటు పూర్తిస్థాయి ఏఈ కాంపేస్‌లలో వంద శాతం ఫలితాల సాధనే లక్ష్యంగా శ్రీ విద్యా విద్యాసంస్థలు పనిచేస్తున్నాయని అన్నారు. ఎం.వర్షిత్, కే.శరణ్య, సందీప్, నాగవైష్ణవి, సాయిప్రియాంక, శ్రేయాసోనీ, గాయత్రి, నిషాంత్‌లు 10కి 10 జీపీఏలు సాధించారు. వీరిని విద్యాసంస్థల చైర్మన్ లయన్ ఎంవీ చౌదరి అభినందించారు.

## ఎస్ఎస్‌సీ ఫలితాల్లో తిరుగులేని విజేత త్రివేణి

***లక్ష్మీదేవిపల్లి, మే 10 - ప్రభాతవార్త:***



నేటి ఎస్ఎస్‌సీ ఫలితాల్లో ఎప్పటిలాగే త్రివేణి విద్యార్థులు తమ సత్తా చాటారు. టాప్ గ్రేడ్‌లను సాధించి తమ ప్రతిభను చాటారు. ప్రగతిఫలాల తెలంగాణలో ప్రభంజన ఫలితాల త్రివేణి సంచలన రికార్డును సాధించింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో త్రివేణి విద్యార్థులు విజయదుందుబి మోగించారు. ఈ సందర్భంగా త్రివేని విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ మాట్లాడుతూ... ఎస్ఎస్‌సీ గ్రేడ్‌లలో జీపీఏ ప్రకారం10కి 10 పాయింట్లు 56 మంది సాధించారని, ఇది గతం కంటే ఘనంగా సాధించామని అన్నారు. 9.7కి పైగా పాయింట్లను 196 మంది విద్యార్థులు, 9.0కి పైగా పాయింట్లు 479 మంది విద్యార్థులు సాధజంచారు. వీరిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ సురేష్, శ్రీనివాస్‌సింగ్ అభినందనలు తెలిపారు.

## ఆత్మారాముని గుడి భద్రాచలం దేవస్థానానికి అనుసంధానం చేయాలి

### -మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి

### వినతిపత్రం అందించిన భక్తులు

***దుమ్ముగూడెం, ప్రభాతవార్త :***

పంచరామాలయాల్లో ఒకటైన దుమ్ము గూడెంలో ఉన్న శ్రీఆత్మారామచంద్రస్వామి వారి దేవాలయం ప్రభుత్వ అధికారుల ఆదరణ లేక అభివృద్ధి చెందడం లేదని, ఇట్టి దేవాలయాన్ని సమీపంలో ఉన్న భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయానికి అనుసంధానం చేయాలని కోరుతూ ఆత్మారామచంద్రస్వామి వారి భక్తులు దుమ్ముగూడెం పర్యటనకు వచ్చిన దేవాదాయ శాఖ మంత్రి ఏ.ఇంద్రకరణ్‌రెడ్డిని కలిసి బుధవారం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఎంతో చరిత్ర కలిగిన దుమ్ముగూడెంలోని ఆత్మారాముని దేవాలయం అభివృద్ధి చెందక భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని, దుమ్ముగూడెంలో ఉన్న దేవాలయాలన్ని భద్రాచలం దేవస్థానానికి అనుసంధానం చేసి అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టాలని ఒక వినతిపత్రాన్ని మంత్రికి సమర్పించారు.ఈ కార్యక్రమంలో కెల్లా శేఖర్, పిలకా నాగేందర్‌రెడ్డి, పలువురు భక్తులు పాల్గొన్నారు.

# పది ఫలితాలలో జిల్లాలో 88.72 శాతం ఉత్తీర్ణత

## న్యూవిజన్,, త్రివేణి విద్యార్థులకు పదికి పది జీపిఏ గ్రేడ్




__*ఖమ్మం విద్యా విభాగం, మే 10, ప్రభాతవార్త:*__
రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి బుధవారం పదవతరగతి పరీక్షా ఫలితాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాకే 18వ స్థానం దక్కింది. 88.72 శాతం విద్యార్థిని, విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో మొత్తం 16,826 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, వీరిలో 14,928 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జిల్లా వ్యాప్తంగా 8,739 మంది బాలురలకు 7604 84.68 శాతంతో ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 8087 మందికి గాను 7,324 మంది విద్యార్థులు 88.53 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలురలకంటే బాలికలే పై చేయిగా నిలిచారు. ఖమ్మం న్యూవిజన్ పాఠశాల విద్యార్థులు తిరుగులేని విజయాన్ని సాధించారు.34 మంది విద్యార్థులు 10 కి 10 జీపిఏ సాధించారు. 9.8 గ్రేడ్‌లో 43 మంది జీపీఏ గ్రేడ్‌లో 54 మంది. 9.0 జిపిఏ గ్రేడ్‌తో 85 మంది మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని న్యూవిజన్ నిర్వాహకులు సీహెచ్. జికె. ప్ర సాద్ ఈ సందర్భంగా విద్యార్థులకు అభినందనలు తెలిపారు.రెజోనెన్స్ పాఠశాల విద్యార్థి ఎన్. వర్షిని 10 కి 10 మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారు. 9.8 గ్రేడులో లయోరా, నిహారిక, రేవంత్‌లు పైగా మార్కులు సాధించిన వారు 25 మంది ఉన్నారని పాఠశాల క రస్పాండెంట్ కొంద శ్రీధర్ తె లియజేస్తూ విద్యార్థులకు ఈ సందర్భంగా అభినందలు తెలిపారు. 11 మంది విద్యార్థులకు 10 కి 10 జీపిఏ గ్రేడ్ సాధించడం విశేషమని తెలిపారు. 9.8 గ్రేడ్ తో 20 మంది, 9.7 గ్రేడ్‌లో 36 మంది, 9.5 గ్రేడ్‌తో 50 మంది, 9.3 గ్రేడ్‌లో 66 మంది, 9.2 గ్రేడ్‌తో 79 మందికి పైగా విజయం సాధించచారని హర్షం వ్యక్తం చేశారు. అలాగే స్వరజ్ఞ పాఠశాలలో గ్రీష్మ, శివానీలు 10 కి 10 జీపిఏ గ్రేడ్ మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారని పాఠశాల కరస్పాండెంట్ ఆర్. నాగేంద్ర కుమార్ తెలిపారు. 9.8 జిపిఏ గ్రేడ్ లో బైరెడ్డి యశశ్రీ, రాగి సిరి, కీర్తిక, అశ్వినిత,ఉత్తీర్ణత సాధించారని హర్షం వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అలాగే హార్వెస్ట్ పాఠశాల విద్యార్థులు అశ్విత 10 కి 10 జీపిఏ మార్కులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ తెలిపారు. 9.8 గ్రేడ్ మార్కులతో రేవల్య, కుందన, అజ్మీర, 9.7గ్రేడ్ తో అభిషేక్ నాయక్, సాయి అశ్వికలు మంచి మార్కులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వెలువడిన పది ఫలితాలలో ఖమ్మం జిల్లాకు 18వ స్థానం దక్కింది. పలు సబ్జెక్టులలో ఉత్తీర్ణత సాధించలేకపోయినా విద్యార్థులకు జూన్ 14న సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు.

# పది ఫలితాలలో సర్వజ్ఞ ప్రభంజనం

__*ఖమ్మం విద్యా విభాగం, మే 10, ప్రభాతవార్త:*__
బుధవారం వెలువడిన పది ఫలితాలలో ఖమ్మంలోని సర్వజ్ఞ పాఠశాల విద్యార్థిని వి. గ్రీష్మ శివాని ప్రభంజనం సృష్టించారు. 9.8 జిపిఏ గ్రేడ్ లో బైరెడ్డి యశశ్రీ, రాగి సిరి, కీర్తిక, తాళ్లూరి అన్వితలు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. అన్విత 9.7, సాత్విక్ 9.7, శవరాజు సహస్ర 9.7 జీపీఏ మార్కులు సాధించడం జరిగింది. కంతపల్లి స్ఫూర్తి కీర్తన 9.5, 9.5 రాహుల్ ,వాసిరెడ్డి కళ్యాణ్ 9.5 జీపీపీ మార్కులు సాధించారని హర్షం వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ ఆర్. నాగేంద్ర కుమార్ అభినందనలు తెలిపారు.



# కాంగ్రెస్ యూత్ డిక్లరేషన్‌ను ఖచ్చితంగా అమలు చేస్తుంది

## -ప్రియాంక గాంధీకి పార్టీ శ్రేణులు కృతజ్ఞతలు
## -జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, జావేద్



__*ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త :*__
ఇటీవల తెలంగాణలో జరిగిన యూత్ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ ఇచ్చిన హామీలన్ని నూరు శాతం తమ పార్టీ అమలు చేస్తుందని, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యకులు ఎండి.జావేద్, యూత్ కాంగ్రెస్ అధ్యకులు ఎడ్లపల్లి సంతోష్ ప్రకటించారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం యవతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలమైందని, అందుకే యువతను అన్ని విధాలుగా ఆదుకునేందుకు వారి అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికతో కూడిన డిక్లరేషన్‌ను తమ పార్టీ నాయకురాలు ప్రకటించారని వారు తెలిపారు. ప్రధానంగా అందులో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బలిదానాలు చేసిన అమరవీరుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం మరొకరికి నెలకు రూ.25వేల పింఛను ఇస్తామని, ప్రభుత్వం వచ్చిన మొదటి సంవత్సరంలోనే రెండు లకల ప్రభుత్వమే ఉద్యోగాలు భర్తీ, నిరుద్యోగులకు నెలకు రూ.4వేలు భృతి ఇవ్వనున్నట్లు తెలిపారు. అదేవిధంగా రైతులను ఆదుకునేందుకు రైతులకు రెండు లకల వరకు రుణమాఫీ చేస్తారని తెలిపారు. యువతకు వడ్డీ లేని రుణాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో బాసర తరహా నాలుగు ఐఐటి విద్యాసంస్థలను నెలకొల్పుతామని, ప్రైవేటు సంస్థల్లో కూడా స్థానికులకు 75% ఉద్యోగాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని, ఆ డేక్కులరేషన్‌లో పేర్కొన్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఏడుజోళ్ల ఏర్పాటు చేసి ఆయా జోన్లలో ఎంప్లాయ్మెంట్ ఎక్సేంజ్‌లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. యువతకు ప్రత్యేకంగా ఉచితంగా స్కూటీలు అందజేస్తామని కూడా ప్రియాంక గాంధీ ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆర్టీసీ పోలీస్ శాఖలో పని చేసే వారి పిల్లలకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేస్తామని కూడా తెలిపారు. తెలంగాణలో వివిధ ధర్నాలు పోరాటాలు సందర్భంలో ఆందోళన కారులపై పెట్టిన కేసులన్నిటిని రద్దు చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ అధ్యకతంగా స్కూటీలు అందజేస్తామని కూడా ప్రియాంక గాంధీ ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆర్టీసీ పోలీస్ శాఖలో పని చేసే వారి పిల్లలకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేస్తామని కూడా తెలిపారు. తెలంగాణలో వివిధ ధర్నాలు పోరాటాలు సందర్భంలో ఆందోళన కారులపై పెట్టిన కేసులన్నిటిని రద్దు చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, నాయకులు హుస్సేన్ పాల్గొన్నారు.




# పది ఫలితాలలో న్యూవిజన్ విజయ దుంధుబి

__*ఖమ్మం విద్యా విభాగం, మే 10, ప్రభాతవార్త:*__



నగరంలో న్యూవిజన్ పాఠశాల విద్యార్థులు బుధవారం వెలువడిన పది ఫలితాలలో 34 మంది విద్యార్థులు 10 కి 10 జీపిఏ మార్కులు సాధించి విజయ దుంధుబి మ్రోగించారని న్యూ విజన్ విద్యా సంస్థల చైర్మన్ సీహెచ్.జికె ప్రసాద్ తెలిపారు. 34 మంది విద్యార్థులు 10 కి 10 గ్రేడ్ సాధించారని, 43 మంది విద్యార్థలు 9.8 జీపిఏ సాధించారని, 9.7 గ్రేడ్ పాయింట్లతో 54 మంది, 9.0 కి పైగా జీపీఏ సాధించిన విద్యార్థులు 85 శాతం మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు విద్యా సంస్థల చైర్మన్ సీహెచ్.జికె ప్రసాద్ , డైరెక్టర్ హెచ్. గోవింద్, అకడమిక్ డైరెక్టర్ సిహెచ్. కార్తీక్, ప్రిన్సిపల్ ఎండి. అబాద్ అలీ, జేవి. మైఖేల్ మరియు ఉపాధ్యాయ బృంధం అభినందనలు తెలిపారు.

# పది ఫలితాలలో రెజోనెన్స్ విద్యార్థుల విజయకేతనం

__*ఖమ్మం విద్యా విభాగం, మే 10, ప్రభాతవార్త:*__



స్థానిక శ్రీనగర్ కాలనీలో రెజోనెన్స్ పాఠశాల విద్యార్థులు బుదవారం వెలువడిన పది ఫలితాలలో 10 కి 10 జీపీఏ మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారని పాఠశాల డైరెక్టరన కొండా శ్రీధర్‌రావు పేర్కొన్నారు. ఎన్. వర్షిని 10 జీపిఏ సాధించింది. వి. లియోరా 9.8, అక్షయ 9.7, ఎండి. నవీద్ 9.7 గ్రేడ్ మార్కులు సాధించగా 25 మంది విద్యార్థులు 9.0 జీపిఏలతో అసాధారణ ఫలితాలు సాధించి విజయకేతం ఎగురవేశారని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

__*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*__



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.




## పదవతరగతి పరీక్షాఫలితాలలో 62శాతం ఉత్తీర్ణత

అశ్వాపురం,మే10,ప్రభాతవార్త.





మార్చి నెలలో జరిగిన పదవతరగతి వార్షిక పరీక్షల లో మండలం లో 209 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా వారిలో 132మంది పాసయ్యారు. వారిలో అశ్వాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎం లిఖిత 9.7జిపిఎతో ప్రథమస్థానం సాధించగా,మల్లెలమడుగు జిల్లా పరిసత్ ఉన్నతపాఠశాలకు చెందిన ఇ శ్రావ్య 9.5జిపిఎతో ద్వితీయ స్థానంలో నిలిచింది.ప్రథమ,ద్వితీయస్థానాల్లో నిలిచిన విద్యార్థినిలకు ఎస్ఎంసీ సభ్యులు,పాఠశాలసిబ్బంది అభినందనలు తెలిపారు.

## గోనె సాల్మన్‌రాజుకు ఎమ్మెల్సీ ఇవ్వాలి

**-టీయూసీపీప**

మణుగూరు, ప్రభాతవార్త, మే 10:

బీఆర్ఎస్ సీనియర్ క్రైస్తవ నాయకులు, తెలంగాణ యూనైటెడ్ క్రిస్టియన్స్ అండ్ ఫాస్టర్స్ అసోషియేషన్ జనరల్ సెక్రటరీ సాల్మన్‌రాజుకు ఎమ్మెల్సీ పదవీ ఇచ్చి సముచితంగా గౌరవించాలని అసోషియేషన్ పినపాక ఇంచార్జి పగిడిపల్లి జేమ్స్ అధ్యక్షులు విజ్ఞాన్‌రావులు విజ్ఞప్తి చేశారు. స్థానికంగా మణుగూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో బుధవారం అసోషియేషన్ సభ్యులు మాట్లాడుతూ అన్ని మతాలకు సమాన హక్కులు కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర రాజధానిలో 125 అడుగుల భారీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ ద్వారా ముఖ్యమంత్రి కేసీఆర్ చరిత్ర సృషించారన్నారు. ప్రతి జిల్లా, ప్రతి నియోజకవర్గంలోని క్రైస్తవ కమ్యూనిటీ ద్వారా ముఖ్యమంత్రితో మంచి సంబంధాలు కొనసాగిస్తున్న సాల్మన్‌రాజును ఎమ్మెల్సీ పదవీకి నామినేట్ చేయాలని ఈ సందర్భంగా వారు బీఆర్ఎస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. టీయూసీపీప ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న సమావేశానికి సహకారం, అనుమతి అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్యామ్, శ్యామేల్ రాజ్, నెహెమ్యా, కర్ణాకర్, ఏసుబు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి

**-జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి**

పినపాక ప్రభాతవార్త:

ప్రతిఏటా రెండు పంటల వరి సాగు చేసే రైతుల వివరాలను సకాలంలో నమోదు చేసే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సిసిఎక్స్ఏ డబ్ల్యూడీ ప్రాజెక్ట్ జిల్లా మేనేజర్, జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి సంబంధిత శాఖ ఫీల్డ్ కోఆర్డినేటర్లకు సూచించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని జానంపేట రైతు వేదికలో బుధవారం సిసి ఎక్స్ ఫీల్డ్ కోఆర్డినేటర్‌లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి సంవత్సరం రెండు పంటలు వరి సాగు చేసే రైతులందరూ ఏడబ్ల్యూడి ప్రాజెక్టుతో తమ పేర్లు నమోదు తప్పనిసరిగా చేసుకుని వరి సాగులో తడి, పోడి సాగునీటి పద్ధతి పాటించి ఆర్థిక ప్రోత్సాహక ప్రయోజనం పొందాలని కోరారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద పినపాక మండలంలో సుందరయ్యనగర్, భూపతిరావుపేట, జానంపేట, ఇప్పలగుంపు, మద్దులగూడెం, ముకుందా పురం, పాండురంగాపురం, చేగరిశల, టీ కొత్తగూడెం, భీమవరం, వీరాపురం తదితర గ్రామాల రైతుల వివరాలు నమోదు కార్యక్రమం ఇప్పటికే వేగవంతంగా సాగుతుందన్నారు. ఫీల్డ్ కోఆర్డినేటర్లు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని సాంబశివరెడ్డి అన్నారు. ఈనెల 6వ తేదీన జానంపేట రైతు వేదికలో నిర్వహించిన స్టేక్ హోల్డర్స్ రైతు సమావాన్ని విజయవంతం చేసిన రైతులకు, ప్రజాప్రతినిధులకు, ఫీల్డ్ కోఆర్డినేటర్లకు, సిసి ఎక్స్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. క్లస్టర్ కోఆర్డినేటర్ పసుపులేటి కార్తీక్, ఫీల్డ్ కోఆర్డినేటర్లు పొనుగోటి సాయితేజ, బాబురావు, సంకాపురం శ్రీనివాస్, మందడపు సాంబశివరావు, నరేష్, సహాయకులు సాయి తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేస్తున్న ప్రభుత్వంపై చర్యలు చేపట్టాలి

అశ్వాపురం,మే10,ప్రభాతవార్త.

చెన్నై సౌత్ జోన్ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ తమ ఇష్టానుసారం అమ్మగారిపల్లి పంచాయతీ కుమ్మరిగూడెంవద్ద రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న సీతమ్మసాగర్ నిర్మాణపనులను తక్షణమే నిలిపివేయాలని అటవీ డిమాండ్‌చేస్తూ బుధవారం కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి బిక్షమయ్య, పిటిషనర్లు తెల్లం నరేష్,బూర లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వాసితులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ,అటవీశాఖ అనుమతులు లేకుండా నిర్మిస్తున్న సీతమ్మసాగర్ నిర్మాణపనులను నిలిపివేయాలని కోర్టు 24మార్చి 2023న కోర్టు ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసినప్పటికీ,ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్మాణాలు చేపడుతుందని అన్నారు.కోర్టు ఆదేశపత్రాలను పిటిషనర్లు జిల్లా కలెక్టర్‌కు, ఎస్పీకి,నీటి పారుదలశాఖ ఎస్ఈకి వినతిపత్రాలు అందజేసినా ఫలితం శూన్యమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సీతమ్మసాగర్ బహుళార్ధ సాధక ప్రాజెక్టు నిర్మాణపనులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.




## ప్రైవేట్ సెక్యూరిటీ గార్డు కుటుంబానికి రూ.15లక్షలు ఎక్స్‌గ్రేషియా

మణుగూరు, ప్రభాతవార్త, మే 10:

సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో 2015 నుంచి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తూ బొల్లెం శ్రీకాంత్ కోవిడ్ భారిన పడి మృతి చెందాడు. బొల్లెం శ్రీకాంత్ కాంట్రాక్టు ఉద్యోగి అయినప్పటికీ సింగరేణికి అతను అందించిన సేవలు గుర్తించి కోవిడ్ ఎక్స్‌గ్రేషియా రూ.15లక్షల చెక్కు అతని భార్య బొల్లెం నాగమణికి ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ బుధవారం చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ శ్రీకాంత్ కుటుంబానికి మనోధైర్యం కలిగిస్తూ భవిష్యత్తులో ఆ కుటుంబానికి సంస్థ తరుపున సహాయ సహకారాలు అందిస్తామన్నారు. శ్రీకాంత్ కరోన భారిన పడి మరణించడం ఎంతో బాధాకరమని ఆయన సేవలు గుర్తించి అతనికి కోవిడ్ ఎక్స్‌గ్రేషియా అందేలా ఆదేశాలు జారీ చేసిన సింగరేణి సీఅండ్‌ఎండీ ఎన్.శ్రీధర్‌కు శ్రీకాంత్ కుటుంబం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్‌జీ ఓసీ పీవో శ్రీనివాసాచారి, సింగరేణి అధికార ప్రతినిధి, డీజీఎం (పర్సనల్) సలగల రమేష్, గుర్తింపు కార్మిక సంఘం టీబీజీకేఎస్ మణుగూరు బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, సీనియర్ సెక్యూరిటీ అధికారి షబ్బీరుద్దీన్, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఉస్మానియా యూనివర్సిటీ ప్రపంచ స్థాయిలో మరింత ఎదగాలి

**-ఉస్మానియా మైనింగ్ విద్యకు సింగరేణి సహకారం**

**-రూ.3కోట్ల డిపాజిట్**

**-సింగరేణి సీఅండ్‌ఎండీ ఎన్.శ్రీధర్**

మణుగూరు, ప్రభాతవార్త, మే 10:

దేశ వ్యాప్తంగా మైనింగ్ రంగం ఎంతో అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత తరుణంలో మైనింగ్ విద్యకు మరింత మెరుగులు దిద్దేందుకు ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహణ జరుగుతున్న ఉస్మానియా మైనింగ్ ఇంజనీరింగ్ కళాశాలకు సంపూర్ణ సహాయ, సహకారాలు అందించేందుకు సింగరేణి సంస్థ తరుపున తాము సిద్దంగా ఉన్నామని సీఅండ్‌ఎండీ ఎన్.శ్రీధర్ పేర్కొన్నారు. చైర్ ప్రొఫెసర్ ఒప్పంద కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో సంస్థ తరుపున సమకూర్చిన రూ.3కోట్ల డిపాజిట్‌ను వైస్ చాన్సలర్ డి.రవీందర్‌కు అందజేస్తూ ఇరువురు చైర్ ప్రొఫెసర్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఇప్పందంలో భాగంగా సింగరేణి సంస్థ అందించిన డిపాజిట్ ద్వారా మైనింగ్ ఇంజనీరింగ్ కళాశాలలో పని చేస్తున్న ప్రొఫెసర్‌లకు వేతనాలు చెల్లిస్తారు. మైనింగ్ ఇంజనీరింగ్ విభాగంలో ఎంపిక చేయబడ్డ ఇద్దరు సీనియర్ సింగరేణి ఇంజనీయర్లు మూడేళ్ల పాటు ప్రొఫెసర్లుగా సేవలు అందించేందుకు వీలుగా సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ ఈ సందర్భంగా ఉత్తర్వులు అందచేశారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆయన మాట్లాడుతూ వివిధ రంగాల్లో హైదరాబాద్ అంతర్జాతీయ స్థాయికి ఎదిగిందని, శతాధిక సంవత్సరాలు, మహోన్నత చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ కూడా మరింత ఖ్యాతి గడించాలని ఆకాంక్షించారు. ఇదే యూనివర్సిటీ నుంచి ఇంజనీరింగ్‌లో పట్టా పొందిన తాను ఈ స్థాయికి ఎదగడానికి ఉస్మానియా యూనివర్సిటీయే కారణమన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో విద్య అభ్యసించి వివిధ హోదాల్లో విశిష్ట పదవులు అనుభవిస్తున్న పూర్వ విద్యార్థులు యూనివర్సిటీ అభివృద్ధికి హితోధికంగా సహకరించాలని పిలుపు ఇచ్చారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి ఎంతో కాలంగా తన వంతు సహకారం అందిస్తుందన్నారు. ఇటీవల కాలంలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగానికి రూ.2 కోట్ల సీఎస్ఆర్ నిధులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అల్యూమిని అధ్యక్షులు డాక్టర్ విజయ్‌కుమార్, మైనింగ్ అల్యూమిని అసోషియేషన్ ఉపాధ్యక్షులు అమరనాథ్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.లక్ష్మీనారాయణ, సింగరేణి డైరెక్టర్(ఫా) ఎన్.బలరాం, మైనింగ్ ఇంజనీయర్స్ అసోషియేషన్ నాయకులు వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.





# పది ఫలితాల్లో ఇల్లెందుకు 81 శాతం

### - ప్రభుత్వం కంటే ప్రవేటులో కొద్దిగా మెరుగు- రొంపేడు పాఠశాలలో వంద శాతం ఫలితాలు

**ఇల్లెందు, ప్రభాతవార్త :** పదో తరగతి ఫలితాలలో ఇల్లెందు ప్రభుత్వ పాఠశాలల్లో 75 శాతం, ప్రవేటు పాఠశాలల్లో 93 శాతం రాగా, మొత్తం ఇల్లెందు పట్టణం, మండలం కలిపి 81.05 శాతం ఫలితాలు వచ్చాయి. జెడ్పీహెచ్ఎస్ 21 పిట్‌లో 9 మంది పరీక్ష రాయగా, ముగ్గురు మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. 33.33 శాతం వచ్చింది. జెడ్పీహెచ్ఎస్ కొమరారం 61 మందికి 47 మంది ఉత్తీర్ణుల్వగా, 77.05 శాతం, జెడ్పీహెచ్ఎస్ చల్లసముద్రంలో 38 మందికి 18 మంది ఉత్తీర్ణులవ్వగా, 47.37 శాతం వచ్చింది. జెడ్పీహెచ్ఎస్ బాలికలు ఇల్లెందులో 56 మందికి 41 మంది ఉత్తీర్ణులవ్వగా, 73.21 శాతం ఫలితాలొచ్చాయి. జెడ్పీహెచ్ఎస్ సుభాష్‌నగర్‌లో 41 మందికి 20 మంది ఉత్తీర్ణులవ్వగా, 48.78 శాతం వచ్చింది. ప్రభుత్వ హైస్కూల్ జేబీఎస్ ఇల్లెందులో 70 మందికి 40 మంది ఉత్తీర్ణులవ్వగా, 57.14 శాతం వచ్చింది. ప్రభుత్వ ఉన్నత పాఠశాల మెయిన్‌రోడ్డు ఇల్లెందులో 27 మందికి 18 మంది ఉత్తీర్ణులవ్వగా, 66.67 శాతం వచ్చింది. టీడబ్ల్యూ ఏహెచ్ఎస్ చెన్నంగలగడ్డలో 51 మందికి 42 మంది ఉత్తీర్ణులవ్వగా, 82.35 శాతం వచ్చింది. టీడబ్ల్యూ ఏహెచ్ఎస్ బొజ్జాయిగూడెంలో 35 మందికి 28 మంది ఉత్తీర్ణులవ్వగా, 80 శాతం వచ్చింది. టీబ్ల్యూ ఏజీహెచ్ఎస్ రొంపేడ్‌లో 73 మందికి 73 మంది ఉత్తీర్ణులై 100 శాతంలో నిలిచింది. టీబ్ల్యూ ఏజీహెచ్ఎస్ (ఓల్డ్) ఇల్లెందులో 39 మందికి 25 మంది ఉత్తీర్ణులవ్వగా, 64.10 శాతం వచ్చింది. టీటీడబ్ల్యూఆర్ఎస్ గర్ల్స్ సుదిమళ్లలో 79 మందికి 75 మంది ఉత్తీర్ణులవ్వగా, 94.94 శాతం వచ్చింది. టీఎస్‌డబ్ల్యూఆర్ఐఎస్ గర్ల్స్ ఇల్లెందులో 80 మందికి 56 మంది ఉత్తీర్ణులవ్వగా, 70 శాతం వచ్చింది. టీఎంఆర్ఈఐఎస్ బాలురు ఇల్లెందులో 51 మందికి 48 మంది ఉత్తీర్ణులవ్వగా, 94.12 శాతం వచ్చింది. ఎసీహెచ్ఎస్ ఎయిడెడ్ ఇల్లెందులో 91 మందికి 68 మంది ఉత్తీర్ణులవ్వగా, 74.73 శాతం వచ్చింది. మొత్తం ప్రభుత్వ పాఠశాలల్లో 801 మంది పరీక్షలకు హాజరవ్వగా, 602 మంది విద్యార్థులు ఉత్తీర్ణులవ్వగా, 199 మంది ఫెయిలయ్యారు. ప్రవేటు పాఠశాలల్లో మార్గదర్శిని 14 నెంబర్ బస్తీలో 92 శాతం, మార్గదర్శిని ఇందిరానగర్‌లో 83.87 శాతం, ఎంఆర్‌జి నారాయణలో 93.75 శాతం, భారత్ హైస్కూల్ సుభాష్‌నగర్‌లో 71.43 శాతం, శ్రీ సరస్వతి సుభాష్‌నగర్‌లో 84.62 శాతం, మాస్టర్‌మైండ్స్ సుభాష్‌నగర్‌లో వంద శాతం, జవహర్ హైస్కూల్ ఇల్లెందులో 94.44 శాతం, ప్రియదర్శిని ఇల్లెందులో వంద శాతం, కాకతీయ ఇందిరానగర్‌లో 91.43 శాతం, విశ్వశాంతి హైస్కూల్ ముకుందాపురంలో 93.33 శాతం, భారతీయ విద్యా నిలయం ఇల్లెందులో 88.89 శాతం, మాంటిస్సోరి ఇల్లెందులో 97.76 శాతం ఉత్తీర్ణత లభించింది. ప్రభుత్వ ప్రవేటు పాఠశాలలు కలిపి 1172 మంది పరీక్షలకు హాజరవ్వగా, 950 మంది ఉత్తీర్ణులయ్యారు. 81.05 శాతం ఉత్తీర్ణత లభించింది. ప్రవేటులో మార్గదర్శిని హైస్కూల్‌లో, కాకతీయ హైస్కూల్‌లో 10 జీపీఏ వచ్చాయి. సింగరేణి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థికి 9.5 జీపీఏ వచ్చాయని ఎంఈవో పిల్లి శ్రీనివాసరావు తెలిపారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన పదో తరగతి విద్యార్థులు

**టేకులపల్లి, ప్రభాతవార్త:** టేకులపల్లి మండలంలోని వివిధ పాఠశాలలో పదోతరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి ఠాకుర్ రాంసింగ్ బుధవారం తెలిపారు. మండలంలోని టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 107మంది విద్యార్థులు హాజరు కాగా 94మంది ఉత్తీర్ణులై 88శాతం, జిల్లా పరిషత్ పాఠశాల సులానగర్‌లో 39మంది విద్యార్థులకు గాను 14మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 44శాతం, బోమ్మనపల్లిలో 8మందికి గాను 8మంది ఉత్తీర్ణులై 100శాతం, బేతంపూడిలో 22 మందికి గాను 12గురు విద్యార్థులు పాసై 55శాతం, కుంటల్లలో 12మందికి గాను 6మంది విద్యార్థులు పాసై 50శాతం, బోడులో 31మందికి 28మంది విద్యార్థులు పాసై 90.32శాతం, ముత్యాలంపాడులో 28మందికి 20మంది పాసై 71శాతం, గిరిజన ఆశ్రమ పాఠశాల గంగారంలో 39మందికి 26మంది పాస్సై 67 శాతం, కోయగూడెం ఆశ్రమ పాఠశాలలో 35మంది విద్యార్థులకు గాను 15మంది పాస్సై 43శాతం, కె జి బి వి టేకులపల్లిలో 34మందికి గాను 18మంది పాస్సై 53శాతం, బీసీ జ్యోతిరావుపూలే బాలికల పాఠశాలలో 72 మందికి గాను 66మంది విద్యార్థులు పాస్సై 92శాతం, బీసీ జ్యోతిరావుపూలే బాలుర పాఠశాలలో53మందికి గాను45మంది పాసై 85 శాతం సాధించినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా మొత్తం 480మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 352మంది విద్యార్థిని, విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు తెలిపారు.

## దక్షిణ ఎంట్రన్స్ ఫలితాల్లో సీటు సాధించిన బోడ శశ్వీత



**టేకులపల్లి, ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన బోడ శశ్వీత 2017లో నవోదయలో సీటు సంపాధించి పాలేరు నందు 10వతరగతి పూర్తి చేసుకుని దక్షిణ ఎంట్రన్స్ పరీక్షలో జిల్లా నుండి ఏకైక విద్యార్థిని సీటు సాధించి ఆల్ ఓవర్ ఇండియాలో మొత్తం ఏడు క్యాంపస్‌లు ఉండగా బెంగుళూరు నందు సీటు సాధించింది. దీంతో టేకులపల్లి గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, తల్లి దండ్రులు బోడ బాలునాయక్, జ్యోతి దంపతులు ఆనందాన్ని వ్యక్త పరిచారు.

## 9.8 పాయింట్లను సాధించిన మాస్టర్ మైండ్స్

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** మాస్టర్‌మైండ్స్ పాఠశాలకు చెందిన చందన అనే విద్యార్థిని 9.8/10 పాయింట్లను సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ సర్వేశ్వర్‌రావు తెలిపారు. పరీక్షలకు హాజరైన తమ పాఠశాల విద్యార్థులందరూ ఉత్తీర్తులయ్యారని 100 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. విజయం సాధించిన విద్యార్థులను, ఉత్తీర్ణతకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి అభినందనలను తెలిపారు.

## క్రీడా పోటీలను విజయవంతం చేయండి

**కామేపల్లి, మే 10 ప్రభాతవార్త :** కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 15 నుంచి 17వరకు నిర్వహిస్తున్న మండల స్ధాయి క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఎంపిడివో కె.విజయభాస్కర్‌రెడ్డి, తాహశీల్ధార్ కోట రవికుమార్, ఎంపివో జివిఎస్, ఎస్సై కిరణ్‌కుమార్ కోరారు. 15 నుండి 35 సంవత్సరముల వయస్సు కలిగిన స్త్రీ పురుషులు అర్హులు. క్రీడాకారులు ఆధార్‌కార్డు/పుట్టినతేది దృవీకరణ పత్రంతో టీముల వివరములను ఈ నెల 12 సాయంత్రం 5గంటలలలోపు జి.సుధాకర్, పీడీ, జడ్పీహెచ్ఎస్, కామేపల్లి సెల్ 9666351356 బి.సోమ్లా, పిఐటీ, జడ్పీహెచ్ఎస్ గోవింద్రాల సెల్ 9440465177, ఎ భాస్కర్, పీఈటీ, జడ్పీఎస్ఎస్ పాతలింగాల సెల్ 9550339255కు అందజేయాలన్నారు.

## పది ఫలితాల్లో మార్గదర్శినికి 10/10





**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ప్రకటించిన పదోతరగతి ఫలితాల్లో మార్గదర్శిని పాఠశాల విద్యార్థి షగుప్తా మహవీన్ 10/10 పాయింట్లు సాధించినట్లు పాఠశాల డైరెక్టర్లు దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, యాదగిరి రాంబాబు, ఆర్వపల్లి రాధాకృష్ణలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం విడుదలైన ఫలితాలలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభకనబరిచారన్నారు. 9 పాయింట్లకు పైగా 15 మంది విద్యార్థులు సాధించారన్నారు. ప్రతి సంవత్సరం ఇల్లెందు పట్టణంలో రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించడమే కాకుండా సాధారణ విద్యార్థులను సైతం అత్యుత్తమ పాయింట్లు సాధించేలా ముందుకు సాగుతున్నామన్నారు. అత్యధిక గ్రేడ్‌పాయింట్లు సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను ఈ సందర్భంగా యాజమాన్యం అభినందించారు.

### మాంటిస్సోరి విద్యార్థుల ప్రతిభ....

పదోతరగతి ఫలితాలలో మాంటిస్సోరి విద్యార్థులు టి.హాసిని, జె.రిషిక 10/10 పాయింట్లు సాధించారని పాఠశాల డైరెక్టర్ జోస్‌నెడుంతుండం పేర్కొంది. అంతే కాకుండా 40 మంది విద్యార్థులు 9పాయింట్లకు పైగా సాధించి అగ్రస్థానంలో నిలిచారన్నారు. అత్యుత్తమ పాయింట్లు సాధించిన విద్యార్ధులకు పాఠశాల ప్రెసిడెంట్ డాక్టర్ సుధాకర్ మిఠాయిలను తినిపించి అభినందనలు తెలియజేశారు. మాంటిస్సోరి విద్యార్థులు ప్రతి సంవత్సరంలానే ఈ విద్యాసంవత్సరంలోనూ మంచి పాయింట్లను సాధించడంతో పాటు 98శాతం ఉత్తీర్ణతను సాధించడం జరిగిందన్నారు.




## తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని వినతి




**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :** ఇల్లెందు మండలంలో ఇటీవల కురిసిన వర్షాలు, వడగళ్లతో పత్తి, వరి, మొక్కజొన్న పంటలు, మామిడి, జామ, ఇతర పండ్ల తోటల రైతులు తీవ్రంగా నష్టపోయారని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో పాటు, నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో బుధవారం ఇల్లెందు తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు యదళ్లపల్లి సత్యం మాట్లాడుతూ మార్చి నెల 16 నుంచి ఇప్పటి వరకు కురిసిన వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఎకరాకు రూ.25 వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలన్నారు. గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం రైతుల పరిస్థితి అర్థం చేసుకోవడం లేదని విమర్శించారు. పోడు భూము లకు పట్టాలు ఇవ్వడం ప్రభుత్వం విఫలమైందని, పట్టాలు ఇవ్వకుంటే ప్రభుత్వ పతనం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు మోకాళ్ల రమేష్, వెంకయ్య, కిన్నెర రాజన్న, మండల వీరయ్య, పూనెం సమ్మయ్య, యదళ్లపల్లిధర్మయ్య, మోకాళ్లముత్తయ్యలు పాల్గొన్నారు.

## వైద్య శిబిరం ఏర్పాటు

**ఇల్లెందు, ప్రభాతవార్త :**



ఆజాదీ కా అమృత్ మహోత్సవం సందర్భంగా సింగరేణి ఇల్లెందు ఏరియాలోని కోయగూడెం ఉపరితలగని పరిసర గ్రామాల్లో బుదవారం వైద్య శిబిరం నిర్వహించారు. 114వ వారం కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించామని తెలిపారు. కోయగూడెం ఉపరితలగని పరిసర ప్రాంతాలైన ధారపాడు, కొత్తూరు, లక్ష్మీపురం, కొప్పురాయి, పెట్రాంచెలక స్టేజీ గ్రామాల్లో మహిళలకు పరిశుభ్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రజలు వేసవి కాలంలో కూడా తీసుకోవాల్సిన ఆరోగ్య పరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం వివిధ ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారికి వైద్యం అందించి ఉచితంగా మందులు అందించారు.

## మాజీ మంత్రి తుమ్మలను కలిసిన ఎమ్మెల్యే

**ఇల్లెందు, ప్రభాతవార్త :**



మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్‌లు బుధవారం మర్యాధపూర్వంగా ఆయన స్వగృహంలో కలిశారు. ఈ నెల 12న బయ్యారం మండలంలో జరగబోయే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఆహ్వానించారు. వారి వెంట బయ్యారం వైస్ ఎంపీపీ, బీఆర్ఎస్ బయ్యారం మండల అధ్యక్షుడు తాతా గణేష్, ఇల్లెందు మున్సిపల్ 11వ వార్డు కౌన్సిలర్ చేరుపల్లి శ్రీనివాస్ (జేకే శ్రీను)లు పాల్గొన్నారు.

# ఇంటికి పెద్దకొడుకులా ఆదుకుంటున్న కెసిఆర్: మెచ్చా

## కళ్యాణలక్ష్మికి 70కోట్లు

*దమ్మపేట రూరల్ ,మే 10 ప్రభాతవార్త*

నియోజకవర్గంలో నేను పంపిణీ చేసిన కళ్యాణలక్ష్మీ చెక్కులు ఇప్పటి వరకు షుమారుగా 70 కోట్లకు పైగా ఉన్నాయని, ఒక్కో మండలానికి 13 నుండి 14 కోట్ల వరకు ఇప్పటి వరకు చెక్కులను అందించామని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని లబ్దిదారులకు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి పెద్దకొడుకులా ముఖ్యమంత్రి కెసిఆర్ పరిపాలనా తీరు ఉందని అన్నారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేయలేని సాహసం ఈ ముఖ్యమంత్రి చేపట్టి పెళ్ళైన ప్రతి ఆడబిడ్డకు తొలుత లక్ష నూట పదహారు రూపాయలను చెక్కు రూపంలో అందించారని అన్నారు. కులమతాలకు అతీతంగా అన్ని సామాజిక వర్గాలవారికి లబ్ధిచేకూరేల ఈ ప్రభుత్వం పనిచేస్తున్నది నిజం కాదా ....? అని ప్రశ్నించారు. ఇప్పటికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రెండుసార్లు ప్రజల దీవెనలతో అంటే మీ ఆశీర్వచనంతో



ముఖ్యమంత్రిని చేశారన్నారు. ఇప్పుడు మూడో సారి కూడా ముఖ్యమంత్రి కెసిఆర్ ని చేయాలని, అలాగే ఈ నియోజకవర్గంలో మీకు తెలుసు నిత్యం మీతో ఉంటూ, మీరు కోరిన ప్రతి పనిని ప్రభుత్వం ద్వారా చేయియించుకోగలుగుతున్న నన్ను ఈ నియోజకవర్గం నుండి ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాను. రైతులకు, వృద్దులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు ఇలా చెప్పుకుంటూ పోతే మిషన్ కాకతీయద్వారా చెరువులు పూడికలు, మిషన్ భగీరథ తో ఇంటింటా త్రాగునీరు , డబుల్‌బెడ్‌రూం ఇళ్ళ పథకం, ధళిత బంధు ఒక్కటేమిటి ఎన్నో పథకాలను ఈ ప్రభుత్వం అందించిన మాట వాస్తవం కాదా...? అనని మిమ్మల్ని అడుగుతాఉన్న. ఈ మండలంలో ఇప్పటికి 14 కోట్ల రూపాయలరు కళ్యాణ లక్ష్మీ ద్వారా ఇవ్వడం జరిగిందన్నారు. మీరు రుణం తీర్చుకునే సమయంలో తప్పకుండా కెసిఆర్ ను గుర్తుంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహాశీల్దార్ స్వామి, జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు,యంపిపి సోయం ప్రసాద్, వైస్ యంపిపి దారా మల్లికార్జునరావు,సర్పంచ్ ఉయ్యాల వెంకటేశ్వరరావు, మందలపల్లి సర్పంచ్ మడివి దుర్గ, కోపరేటివ్ చైర్మన్ రావు జోగేశ్వరరావు,దమ్మపేట ఉపసర్పంచ్ దారా యుగంధర్, బిఆర్‌యస్ మండల అధ్యక్షుడు దొడ్డాకుల రాజేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.




## ద్వజస్థంభ ప్రతిష్ట ఏర్పాట్లను మాజీమంత్రికి వివరిస్తున్న పండితులు శర్మ



*దమ్మపేట రూరల్ ,మే 10 ప్రభాతవార్త :*

ఈ నెల 31 వతేదీన అతిపురాతన వైష్టవదేవాలయంలో శిధిలావస్థలో ఉన్న ద్వజస్తంబాన్ని పూర్తిగా తొలగించి ,దాని స్థానంలో నూతన ద్వజస్తంభాన్ని ప్రతిష్ట చేయనున్న సందర్భంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని కలిసి అందుకు సంబందించిన ఏర్పాట్లను, విశేషాలను పట్టణానికి చెందిన ప్రముఖ వేదపండితులు కామవరపు విజయమారుతీ శర్మ బుధవారం వివరించారు. ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన తుమ్మలతో శర్మ కొద్దిసేపు ముచ్చటించారు.ఇటీవల ప్రారంభోత్సవానికి నోచుకున్న తెలంగాణ రాష్ట్ర సచివాలయం ప్రారంభ పూజా కార్యక్రమాలకు పట్టణానికి చెందిన విజయమారుతీ శర్మకు ప్రభుత్వ ప్రత్యేక ఆహ్వానం రావడం పట్ల శర్మను తుమ్మల అభినందించారు. మొత్తం 45 సంవత్సరాల వయస్సు కూడా లేని విజయమారుతీ శర్మకు నేరుగా ముఖ్యమంత్రి చే ప్రారంభించబడుచున్న సచివాలయంకు ఆహ్వానం రావడం నిజంగా పట్టణానికి ,మన మండలానికి చెందిన అరుదైన గౌరవంగా అభివర్ణించారు. అనంతరం శర్మ మాట్లాడుతూ తుమ్మల కు జాతక రీత్యా మళ్ళీ రాజకీయ పూర్వ వైభవం సంక్రమిస్తుందని ఆశీర్వదించడంతో అక్కడి గ్రామస్థులంతా హర్షద్వానాలు వ్యక్తం చేశారు. తప్పకుండా దేవాలయ ద్వజస్తంభ ప్రతిష్టలో తుమ్మల పాల్గొనాలని పలువురు పట్టణ ప్రముఖులు కోరారు.

## వివోఏ లకు తెదేపా సంఘీబావం



*దమ్మపేట రూరల్ ,మే 10 ప్రభాతవార్త :*

గత 24 రోజులుగా వివోఏలు చేస్తున్న రాష్ట్ర వ్యాప్త నిరసనకు మద్దతుగా బుధవారం స్థానిక పట్టణ కేంద్రంలో నిరసన చేస్తున్న విఓఏలకు తెలుగుదేశం పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గ నాయకులు కట్రం స్వామి దొర సంఘీబావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివోఏ ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ఎందరికో అడగకుండానే వేతనాలను పెంచే ఈ ప్రభుత్వంలో గ్రామదీపికలు ఏమి పాపం చేశరన్నారు. రాబోయే కాలంలో తెదేపా మద్దతుతో ఏర్పడే ప్రభుత్వంలో తప్పనిసరిగ్గా మీకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు యండీ వలీపాషా, డాక్టర్ గాంధీ, నార్లపాటి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# పది ఫలితాలలోనూ నిరాశే !

### - నిన్న ఇంటర్, నేడు పది లో వెనుకంజ - ప్రభుత్వ పాఠశాలల్లో పేదవానికి చదువు మిథ్యేనా?

*అన్నపురెడ్డిపల్లి, మే 10, ప్రభాతవార్త*

కార్పోరేట్ విద్యాలయాలకు ధీటుగా ప్రభుత్వ విద్యాలయాలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కోట్లుఖర్చుపెట్టి అనేక సదుపాయాలతో పాటు విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందిం చేందుకు అనేక కార్యక్రమాలనుచేపడుతున్నపట్టికీ ర్యాంకులు రాకపోకపోయినా కనీసం పాస్ మార్కులు కూడా రాని పరిస్థితి కొరవడింది. మండలంలో ఉన్న విద్యాలయాలలో నిన్న ఇంటర్ పరీక్షలలో అధికశాతం విద్యార్థులు ఫెయిల్ అవగా, నేడు బుధవారం వెలువడిన పది ఫలితాలలోనూ అదే పరిస్థితి నెలకొంది. పది పరీక్షలకు హాజరైన వారిలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 67 మంది విద్యార్థులకు 49 మంది విద్యార్థులు ఫెయిల్‌అవటం ప్రభుత్వ విద్యాలయాలలోని విద్యాబోధన ఎంత పటిష్టంగా ఉందో ఇట్టే అర్థం అవుతుంది. కేజిబివిలో 51 మందికి 39 మంది, టిటిడబ్ల్యు ఆర్ లో 77 మందికి 67 మంది, టియస్‌డబ్ల్యు ఆర్ లో 77మందికి 66 మంది,



యర్రగుంట జడ్పీయస్‌లో 32 మందికి 22 మంది, రాజాపురం జడ్పీయస్‌లో 11 మందికి 6గురు విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణా లోపం, ఉపాధ్యాయుల నిర్లక్ష్యం కారణంగానే తమ పిల్లలు ఫెయిల్ అవటానికి కారణం అంటూ విద్యార్థుల తల్లి దండ్రులు ఆరోపిస్తున్నారు. మారుమూల ప్రాంతం అవటం, రెగ్యులర్ మండల విద్యాశాఖాధికారి లేకపోవటంతో విద్యాలయాలలో విద్యాబోధన సరిగా లేదని, ఉపాధ్యాయులు ఆడింది ఆట, పాడింది పాటగా సాగుతుందని, ఉపాధ్యాయులు సమయ పాలన పాటించకపోవటం, కొంతమంది ఉపాధ్యాయులు మద్యం సేవించి పాఠశాలకు రావటం వారి నిర్లక్ష్యానికి అద్దంపడుతు ందని, మన మాతృభాషైన తెలుగు అక్షరమాల ఇప్పటికీ కొంతమంది ఉపాధ్యాయులకు పూర్తిగా రావంటే అతిశయోక్తి కాదని,వేలల్లో జీతాలు తీసుకుంటూ స్థానికంగా ఉండని ఉపాద్యాయులు సైతం ప్రభుత్వం ఇచ్చే అలవెన్సులను అక్రమంగా పొందుతున్నవారు, వారు చేస్తున్న విద్యాబోధన పై ఒక సారి ఆత్మ విమర్శ చేసుకోవాలని మండలంలోని మేధావులు కోరుతున్నారు. ఇప్పటికైనా మండలంలోని ప్రభుత్వ పాఠశాలలపై ఉన్నతాధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి,రాబోయే విద్యాసంవత్సరంలోనైనా పక్కా ప్రణాళికతో మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేసి, విద్యావ్యవస్థనుగాడిన పెట్టాలని, బోధనలో నిర్లక్ష్యం వహిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని, లేదంటే ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు పూర్తి నమ్మకం పోతుందని మండల ప్రజలు కోరుతున్నారు.

# 10 ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు

*అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన 10వ తరగతి పరీక్షా ఫలితాలలో మండల వ్యాప్తంగా పలు పాఠశాలల విద్యార్థులు తమ సత్తాను చాటారు. అశ్వారావుపేట మండలంలోని మూడు సెంటర్‌ల ద్వారా 18 పాఠశాలల నుండి 529 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కాగా వీరిలో 479 మంది ఉత్తీర్ణులయ్యారు. దీంతో మండల ఉత్తీర్ణత శాతం 91గా నమోదు కాబడింది. గతంతో పోలిస్తే మండల ఉత్తీర్ణత శాతం పెరగడం గమనార్హం. ప్రభుత్వ పాఠశాలల నుండి 284 మందికి గాను 239 మంది ఉత్తీర్ణత సాధించగా వీరిలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 9.7గ్రేడ్ శాతం సాధించి జి మహాలక్ష్మి మొదటి స్థానంలో నిలిచింది. అదే విధంగా ప్రత్యేక కేటగిరి ద్వారా పరీక్షకు హాజరైన టి అనూష అనే విద్యార్థిని 6.8గ్రేడ్ మార్కులు సాధించింది. వీరితో పాటు ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 128 మంది విద్యార్థులకు 127 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో స్థానిక జవహార్ విద్యాలయానికి చెందిన అన్విత, చరణ్ కార్తీక్‌లు 10/10 సాధించగా సూర్య పాఠశాలకు చెందిన అంజలి 10/10 సాధించడం జరిగింది. మైనార్టీ, బిసి గురుకుల పాఠశాలల నుండి 117 మంది విద్యార్థులు హాజరు కాగా 113 మంది ఉత్తీర్ణత సాధించారు. మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో అయిదు పాఠశాలలు 100శాతం ఉత్తీర్ణత సాధించాయి.



మండల వ్యాప్తంగా వెలువడిన ఫలితాల్లో మొదటి స్థానంలోనిలిచిన జవహార్ విద్యాలయం విద్యార్థు లకు స్తానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి అభినందించి శాలువాలతో సత్కరించారు. అదే విధంగా పాఠశాల యాజమాన్యంను, ఉపాధ్యా యులను అభినందించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చి మండల స్థాయిలో నిలిచిన విద్యార్థులకు స్థానిక శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు.

**హాట్రిక్ సాధించిన మైనార్టీ పాఠశాల:**

10వ తరగతి పరీక్షా పలితాల్లో వరుసగా మూడు విద్యా సంవత్సరాలు 100శాతం



ఉత్తీర్ణతతో స్థానికంగా గల ముస్లిం మైనార్టీ బాలికల పాఠశాల మరో సారి ఉత్తమ ఫలితాలతో తమ సత్తాను చాటుకుంది. 2020-21, 2021-22, 2022-23ల లోనూ వరుసగా 100 శాతం ఉత్తీర్ణత సాధించింది. పాఠశాల మొదటి బ్యాచ్ నుండి ఈ ఏడాది ఫలితాల వరకూ నూరుశాతం ఉత్తీర్ణతతో పాటు 9కి పైగా గ్రేడ్ మార్కులు సాధించిన వారు అధికంగా ఉండటం విశేషం.

**ఎంఇఓ అభినందనలు:**మంచి ఫలితాలు సాధించిన పాఠశాలల యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు వారితో పాటు ఉత్తమ గ్రేడింగ్‌ను కనబర్చి మండల మొదటి స్థానాలతో పాటు పలు ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఎంఇఓ పి కృష్ణయ్య అభినందించారు. గత ఫలితాలతో పోల్చుకుంటే ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం పెరిగి 91శాతంగా నమోదు అయిందన్నారు.

# పది ఫలితాలలో ఇరువురికి 9.8 జిపిఎ

**-మండలంలో పెరిగిన ఉత్తీర్ణతా శాతం**

*కారేపల్లి, ప్రబాతవార్త, మే 10*







తెలంగాణ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదో తరగతి ఫలితాలలో మండలంలో ప్రభుత్వ ప్రవేటు పాఠశాలలకు చెందిన 613 మంది విద్యార్థులకు 545 మంది ఉత్తీర్ణులై 80 శాతం విజయం సాధించారు. సింగరేణి మండలం మాదారం జెడివిఎ విద్యార్థి భట్టు జగన్‌రావు, మైనార్టీ పాఠశాలకు చెందిన ఎస్‌కె ఓస్మా 9.8 జిపిఎ సాధించి ప్రథమ స్తానం పొందగా మాదారం జెడిఎ పాఠశాలకు చెందిన నిదానపు సాయితేజ,ముక్తి ప్రహ్లాద్, కారేపల్లి ఆదర్శ పాఠశాలకు చెందిన ఎస్ సింధు 9.7 జిపిఎ సాధించి మండలంలో ద్వితీయ స్తానం పొందారు. మండలంలో జడ్పిహెచ్‌ఎస్ గేటు కారేపల్లి, సరస్వతీ విద్యాలయం విద్యార్థులు పాఠశాలలు నూరు శాతం ఉత్తీర్ణత సాదించాయి. గాంధీనగరంకు చెందిన ట్రైబల్ వెల్‌ఫేర్ పాఠశాలలో 99శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాదించారు సింగరేణి మండలంలో పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణ్ణత వివరాలు ఇలా ఉన్నాయి.. విశ్వనాథపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 14 మందికి 11, పేరుపల్లి పాఠశాలలో 22 మందికి 17, మాణిక్యారంలో 10 మందికి 9, కోమట్లగూడెంలో 13 మందికి 12 మంది ఉత్తీర్ణులయ్యారు. జడ్పిహెచ్‌ఎస్ కారేపల్లిలో 73 మందికి 56, బాజుమల్లాయిగూడెంలో 26మందికి 20, సింగరేణి టిడబ్ల్యుఆర్‌ఇఎస్ పాఠశాలలో 73మందికి 72మంది ఉత్తీర్ణులయ్యారు. ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో 45 మందికి 36, రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో 18 మందికి 16, గేటు కారేపల్లి ఆశ్రమ పాఠశాలలో 70మందికి 58, ఆదర్శ పాఠశాలలో 98మందికి 95 మంది ఉత్తీర్ణులయ్యారు కెజిబివిలో 39మందికి 33, మాదారం జెడిఎవి పాఠశాలలో 38 మందికి 37 మంది ఉత్తీర్ణులయ్యారు మండలంలో బాలికలు మెరుగైన పలితాలు సాదించారు.

## 15 నుండి సిఎం కప్ క్రీడా పోటీలు



*కారేపల్లి, ప్రబాతవార్త, మే 10*

గ్రామీణ క్రీడాకారులలో ప్రతిభను వెలికితీసే క్రమంలో ఈనెల 15నుండి 17వరకు సిఎం కప్ క్రీడాపోటీలను నిర్వహించనున్నట్లు ఎంపిడివో చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం మండలస్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు, మండల కేంద్రంలో 15 నుండి 17వరకు పురుషులు, మహిళలకు 100, 200 మీటర్లలో అథ్లెటిక్ వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలు ఉంటాయన్నారు. 15 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు ఆసక్తి గల క్రీడాకారులు ఈనెల 12లోపు పేర్లను నమోదు కోసం మండల స్తాయిలో క్రీడా కమిటిలను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాంకుడోతు జగన్, తాహశీల్దార్ శ్రీనివాస్, ఎస్ ఐ పి రామారావు, ఎంపివో పి రాజారావు, పాఠశాలలకు చెందిన పిఇటిలు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీపురంలో నిలిచిన మణుగూరు ఎక్స్‌ప్రెస్




*కారేపల్లి, ప్రబాతవార్త, మే 10*

డోర్నకల్ వయా కొత్తగూడెంకు ఇటీవల నూతనంగా ప్రారంభించిన డెలగావి ఎక్స్‌ప్రెస్‌రైలు బుధవారం గాంధీపురం రైల్వే స్టేషన్ వద్ద నిలిచింది. ఈ ప్రాంతానికి చెందిన సామాజిక కార్యకర్త వేముల రామ్మూర్తి సహకారంతో రైల్వే అధికారులతో మాట్లాడి ప్రయాణీకుల సౌకర్యం కోసం ఎక్స్‌ప్రెస్ రైలు ఆపాలని విజ్ఞప్తి చేసిన క్రమంలో అధికారులు హాల్టింగ్‌కు అనుమతించారు. రైల ఆగటంతో ప్రయాణీకులు రైల్వే డ్రైవర్‌కు పుష్ప గుచ్చం ఇచ్చి స్వీట్లను అందజేసారు. దీంతో ఈ ప్రాంతంలో 30 గ్రామాల ప్రజలు హైదరాబాద్ ఇతర ప్రాంతాలకు వెళ్లటానికి అవకాశం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో కర్నాటి భాస్కర్, కేసగాని ఉపేందర్, కె కోటేశ్వరరావు, సింగు లెనిన్, సావిత్రీతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏఇవో గా కె.ఆనందరావు

**కామేపల్లి:** కామేపల్లి ఏఇవో గా కందుకూరి ఆనందరావు బుధవారం బాధ్యతలను స్వీకరించారు.ఖమ్మం సహాయ వ్యవసాయ సంచాలకులు కార్యాలయంలో ఆత్మ బీటీఎంగా పనిచేస్తున్న కె.ఆనందరావు కామేపల్లి ఏఇవోగా బాధ్యతలను చేపట్టారు.ఇక్కడ పనిచేస్తున్న ఏఇవో బి.చంద్రకళ ప్రసూతి సెలవులపై వెళ్లారు. రైతులకు అందుబాటులో ఉండి వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేస్తానని ఆనందరావు స్పష్టం చేశారు.తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.

## పదిలో అత్యధిక మార్కులు సాధించిన శ్రుతి

*వైరా, మే10,ప్రభాతవార్త:*



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గరికపాడు నుండి 2023 మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షల్లో గరికపాడు హైస్కూల్ నుంచి బాణాల శ్రుతి 9.7 జిపిఏతో అత్యధిక మార్కులు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా గరికపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాసరావు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యా కమిటీ మెంబర్లు అందరూ కూడా బాణాల శ్రుతిని అభినందించారు. భవిష్యత్తులో ఇంటర్మీడియట్‌లో మంచి రిజల్ట్స్ సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చెప్పి ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

## చైన్ స్నాచింగ్ పాల్పడిన గుర్తుతెలియని మహిళ

*వైరా, మే10,ప్రభాతవార్త:*



పట్టణంలోని ఏసిపి కార్యాలయం ఎదురుగా గంధం అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న మహిళ మెడలో గుర్తుతెలియని మహిళ చైన్ స్నాచింగ్‌కు పాల్పడింది. వైరా పట్టణంలోని ఏసిపి కార్యాలయం ఎదురుగా గంధం అపార్ట్‌మెంట్‌లో గంధం కృష్ణయ్య కుటుంబ సభ్యులు నివసిస్తున్నారు. ఉదయం 11గంటల సమయంలో కృష్ణయ్య ఇంట్లో నుంచి బయటికి వెళ్లగా కృష్ణయ్య భార్య బాలరాజేశ్వరి బెడ్‌పై పడుకొని టివి చూస్తుండగా ఇదే అదునుగా గమనించిన గుర్తుతెలియని మహిళ అపార్ట్‌మెంట్‌లో డోర్ తీసి రాజేశ్వరి మాట్లాడకుండా ఉండేందుకు మూతికి స్టిక్కర్ అతికించింది. కత్తెరతో రెండు గొలుసులను కట్ చేసి లాక్కొని ప్రయత్నం చేయగా రాజేశ్వరి ఎదురు తిరిగి చైన్ స్నాచింగ్ చేస్తున్న మహిళ చేయి కొరకడంతో చేతిలో పట్టుకున్న సగం గొలుసును ఎత్తుకొని పరారైంది. వెంటనే అపార్ట్‌మెంట్‌లోని స్థానికులకు కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలాన్ని వైరా ఏసిపి రెహమాన్, సిఐ సురేష్, ఎస్సై వీరప్రసాద్ పరిశీలించి కేసు నమోదు చేశారు. అపార్ట్‌మెంట్ చుట్టుప్రక్కల ఉన్న సిసి పుటేజీల ఆధారాలను సేకరించినందుకు పోలీసులను ఏర్పాటు చేశారు. ఎత్తుకెళ్లిన గొలుసు విలువ లక్ష రూపాయలు ఉంటుందని కుటుంబ సభ్యులు తెలిపారు. సంఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తామని తెలిపారు.

## 8వ వార్డులో ఎమ్మెల్యే పర్యటన

*వైరా, మే10,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ పర్యటన విజయవంతంగా పూర్తయింది. 8వ వార్డులో బోడేపూడి కాలనీలో పాస్టర్ యెహెజ్కేలు కుమారుడు వరుడు సెల్వరాజు(పండు) వధువు రూతు సెల్వకుమారి దంపతుల వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి ఆయన హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం దుంపటి రామదాసు దశదినకర్మకు ఆయన హాజరై రామదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకులు పసుపులేటి మోహన్‌రావు, 14వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ దారెల్లి కోటయ్య, కోఆప్షన్ సభ్యులు షేక్ బీబాసాహెబ్, అప్పం సురేష్, పట్టణ నాయకులు ఏదునూరి శ్రీను, ఎమ్మెల్యే పిఎ లక్ష్మణ్, 8వ వార్డు బిఆర్‌ఎస్ పార్టీ ఇంచార్జి నందిగామ మనోహర్, నల్లగట్ల బాబు, తోటపల్లి కృష్ణ, కన్నెగంటి వెంకటేశ్వర్లు, తెల్లూరి ఫిలిప్, దుంపటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.




## పది ఫలితాలలో మాదారం విద్యార్థుల ప్రతిభ

*కారేపల్లి, ప్రబాతవార్త, మే 10*



తెలంగాణ ప్రభుత్వం బుదవారం ప్రకటించిన పదో తరగతి పరీక్షా ఫలితాలలో కొత్తతండా పంచాయతీ మాదారం టౌన్ షిప్‌కు చెందిన జెడిఎవి పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాదించారు ఈ పాఠశాలలో 38 మంది విద్యార్థులకు గాను 37 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మాదారంకు చెందిన భట్టు జగన్‌రావు 9. జిపిఎతో సింగరేణి మండల ప్రథమ ర్యాంకు సాధించగా ముక్తి ప్రసాద్, ఎన్ సాయితేజ 9.7 జిపిఎతో ద్వితీయ స్తానం పొందారు. అదేవిధంగా జి సాయిచరణ్, కోయిల దివ్యశ్రీ 9.3 జిపిఎ సాదించగా భట్టు నవ్య 9.2, బానోతు ఠాగూర, నునావత వేణు, మియాపురం ఝాన్సీ 9 జిపిఎ సాధించారు. పాఠశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించటం పట్ల ప్రిన్సిపాల్ పి నరసింహారావు, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులను అబినందించారు. ఈ పాఠశాలలో 12 గ్రామాల నుండి విద్యార్థులు పాఠశాలకు హాజరువుతన్నారని ఉత్తమ బోధనతో పాటు వివిధ క్రీడాంశాలలో విద్యార్థుల ప్రతిభను గుర్తించి శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు.

## తెలంగాణ మైనార్టీ బాలికల ప్రతిభ



*కారేపల్లి, ప్రబాతవార్త, మే 10*

పదో తరగతి పరీక్షా ఫలితాలలో కారేపల్లిలోగల మైనార్టీ బాలికల పాఠశాల విద్యార్థులు 95శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలకు చెందిన ఎస్ కె ఓస్మా 9.8 జిపిఎతో మండల ప్రదమ ర్యాంకు సాధించగా ఎస్‌కె రిజ్వానా 9 జిపిఎ , జి లక్ష్మీగాయత్రీ 9 జిపిఎ సాధించారు విద్యార్థులకు ఉత్తమ ర్యాంకులు సాదించటం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ ఎం శైలజ, ఉపాధా ్యయ బృందం అభినందనలు తెలిపారు.

## సమ్మెను విరమించి విధుల్లో చేరండి : ఎంపిడివో



*కారేపల్లి, ప్రబాతవార్త, మే 10*

మండలంలో పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న నిరవధిక సమ్మెను విరమించి విధుల్లోకి చేరాలని బుధవారం ఎంపిడివో చంద్రశేఖర్ కోరారు. సమ్మె శిబిరాన్ని సందర్శించిన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సమ్మె పట్ల సీరియస్‌గానే ఉందని బుధవారం సాయంత్రం లోపు విధుల్లో చేరకపోతే కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వం ఆదేశానుసారం ముందుగా విధుల్లో చేరి మీ సమస్యల పట్ల ప్రభుత్వం స్పందిస్తుందని తెలిపారు. కాగా కార్యదర్శులు మాత్రం రెగ్యులైజేషన్ చేసేంతవరకు పోరాటం సాగుతుందని స్పష్టం చేసారు.

## వివాహ వేడుకలకు హాజరైన బిఆర్‌ఎస్ నేతలు

*కారేపల్లి, ప్రబాతవార్త, మే 10*

మండలంలోని ఓ పత్రికా విలేకరి ఆదెర్ల శంకర్ కుమార్తె వివాహ వేడుకకు బుదవారం బిఆర్‌ఎస్‌నేతలు హాజరై నూతన వధూవరులు స్వప్న సునీల్‌కుమార్‌లను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్‌బన్సీలాల్, సర్పంచ్ బానోతు కుమార్, మర్సకట్ల రోశయ్య, దేగల ఉపేందర్, బానోతు కోటి,చెవుల చందు, ఎం రాము, ఆదెర్ల రామారావు, కార్యాలయం ఇన్చార్జి తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు పట్ల రైతులెవ్వరు అధైర్య పడవద్దు

## - రైతులు పచ్చగా ఉంటేనే మనం పచ్చగా ఉంటాం...

పెనుబల్లి, మే 10, ప్రభాతవార్త

ధాన్యం కొనుగోలు పట్ల రైతులెవ్వరు అధైర్య పడవద్దని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. మండల పరిధిలోని ముత్తగూడెం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కొరకు రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో అన్ని ఏర్పాట్లను



చేశామని తెలిపారు. రాజకీయ స్వార్థం కోసం కొన్ని పార్టీలు రైతులను తప్పుదోవ పట్టిస్తూ ఆందోళనకు గురిచేస్తున్నాయని, మరి కొందరు వడ్లు తూర్పార పట్టొద్దు వారే కొనుగోలు చేస్తారని తప్పుదోవ పట్టిస్తూ రాజకీయాలు చేస్తున్నారని, అటువంటి రాజకీయాలు సరైన పద్ధతి కాదని, ఇకనైనా మానుకోవాలని ఎమ్మెల్యే సండ్ర హెచ్చరించారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళకు



రాష్ట్ర స్థాయిలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి, ప్రభుత్వ గోడౌన్లను సరిపోని పక్షంలో ప్రైవేట్ గోడౌన్‌లు అద్దెకు తీసుకుని ధాన్యాన్ని కొనుగోలు చేసి, రైతుల అకౌంట్లో తగు నగదును సత్వరంగా జమచేసే విధంగా ఏర్పాటు చేస్తూ ధాన్యం కొనుగోలు పట్ల చిత్తశుద్ధితో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. కాంటా వేసిన మూడు రోజుల్లో రైతుల అకౌంట్లో నగదు జమ అయ్యేటట్లు జీవోని రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిందన్నారు. యాద్రాద్రి భువనగిరి, పెద్దపల్లి జిల్లాలో ధాన్యాన్ని దిగుమతి చేసుకునే విధంగా అనుమతులు జారీచేశామన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ, జిల్లా యంత్రాంగం, సివిల్ సప్లై అధికారులు, మంత్రులు, ఎంపిలు, శాసనసభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు సైతం ధాన్యం కొనుగోలు పట్ల రైతుల పక్షాన పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, జట్పీటిసి చెక్కిలాల మోహన్‌రావు, ఏఓ ప్రసాదరాజు, ఐకెపి ఏపిఎం నాగ పుల్లారావు, ఎంపిటిసి కృష్ణారావు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కనగాల



వెంకట్రావు, శీలం నాగిరెడ్డి, ఆవిటి మారేశ్వరరావు, పసుమర్తి వెంకటేశ్వరరావు, రైతులు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అదరం, బెదరం ధైర్యంగా ఎదుర్కొంటాం

కల్లూరు, మే 10, ప్రభాతవార్త

సమ్మెలో అదరం, బెదరం ధైర్యంగా ప్రభుత్వంతో ఎదుర్కొంటామని, సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు సమ్మెలో కొనసాగుతామని డివిజన్ పరిధిలోని వేంసూరు, సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు మండలాలకు చెందిన కార్యదర్శులు బుధవారం కల్లూరులోని ఎంపిడిఓ కార్యాలయం ఎదురుగా సంయుక్తగా సమ్మెను కొనసాగిస్తున్నారు. మండలాల అధికారుల నోటీసులతో వెళ్ళి కుటుంబాలను బెదిరిస్తున్నారని, ఉద్యోగం తీసివేస్తే మీ పరిస్థితి ఏమిటని అధికారులు ఇళ్ళకు వెళ్ళి కుటుంబ సభ్యులతో మాట్లాడి అదరపెడుతున్నారని బెదిరిస్తున్నారని వారు ఈ సందర్భంగా దీక్షా శిబిరంలో విలేకర్లకు తెలిపారు. గత 13 రోజులుగా రోజు వారి నిరసన కార్యక్రమాలు



చేపట్టి క్రమబద్దీకరణకు కార్యదర్శులు చేపట్టిన సమ్మె శాంతియుతంగా కొనసాగిస్తున్నారు. దేనికైనా సిద్దంగా ఉన్నామని వారు అంటున్నారు. వేంసూరు మండలానికి చెందిన 22 మంది, సత్తుపల్లికి చెందిన 14 మంది, పెనుబల్లికి చెందిన 28 మంది, కల్లూరుకు చెందిన 27 మంది సమ్మెలో పాల్గొంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ క్రమబద్దీకరణ మా లక్ష్యం అంటూ చేస్తున్న నినాదాలు జాతీయ రహదారి పక్కన దద్దరిల్లిపోతుంది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి కార్యదర్శి, సంఘ నాయకులు శివ సాయి, మహేష్, వేంసూరు సంఘ నాయకులు మమత, సతీష్, కల్లూరు సంఘ నాయకులు దుర్గా ప్రసాద్, నర్మద, నాయకులు రాయల హరి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తాం

## సింగరేణి ప్రభావిత గ్రామాలను పర్యటించిన మాజీ మంత్రులు

సత్తుపల్లి, మే 10, ప్రభాతవార్త:

సత్తుపల్లి మండలంలోని జలగం వెంగళరావు, కిష్టారం ఓపెన్ కాస్టు గనుల ప్రభావం మూలంగా ప్రజలకు జరుగుతున్న ఇబ్బందుల దృష్ట్యా వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని బీజేపీ పార్టీకి మాజీ మంత్రులు విజయ రామారావు, రవీంద్రనాయక్, మాజీ ఎమ్మెల్సీ కపిలివాయి ధిలీప్ కుమార్‌లు అన్నారు. బుధవారం కిష్టారం, వెంగళరావు కాలనీ, ఎన్టీఆర్ కానలీ, రేజర్ల తదితర ప్రభావిత గ్రామాలలో సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్ ప్రభావంవల్ల , బొగ్గు రవాణా వల్ల దుమ్ము దూలి ఆయా గ్రామాలపై ప్రభావం పడి వివిధ వ్యాధులకు గురై ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి నంబూరి రామలింగ్వేరరావు ఆధ్వర్యంలో మాజీ మంత్రులు విజయ రామారావు, రవీంద్రనాయక్, మాజీ ఎమ్మెల్సీ కపిలివాయి ధిలీప్ కుమార్‌లు బుధవారం ప్యటించి బాధితులను కలిసి చర్చించారు. సింగరేణి విధ్వసం కారణంగా



గోడలు బీటలువారి, స్లాబ్‌లు పగిలి కాలుపై పడి కాలువిరిగిన బాధితురాలను కలిసి వారు ఆమె స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. దుమ్మూ, దూలి గోడలు బీటలు వారి ఎక్కడ మీద పడతా యోనని రాత్రులు నిద్రలు కూడా పోకుండా ఆరుబయట పడుకుంటున్నామని బాధితులు నేతలకు తెలిపారు. ఇక్కడ నాయకులు సుదాకర్ రెడ్డి సహకారంతో నందు నాయక్ లాంటి యువకలు గ్రీన్ ట్రిబునల్‌కుబాధితులకు నష్టపరిహారం చెల్లించాలని ఆర్డర్ తీసుకొచ్చినప్పటికీ సింగరేణి సుప్రీం కోర్డులో అఫీల్‌కు వెళ్లడం జరిగిందని ఇటువంటి దుర్మార్గమైనటువంటి తెరసా ప్రభుత్వాన్ని సాగనంపాలన్నారు.

సింగరేణి ప్రభావం వల్ల జరుగుతున్న ఇబ్బందులను కేంద్ర మంత్రులకు సుధాకర్ రెడ్డి సహకారంతో వివరించి ప్రజలకు న్యాయం జరిగే విధంగా చూస్తామని వారు హామీ ఇచ్చారు. వారి వెంట అసెంబ్లీ కన్వీనర్ బాస్కర్ని వీరం రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా శ్యామ్ సుందర్ నాయక్, కిషాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఉడతనేని అప్పారావు, దేవకి



వాసుదేవరావు, జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, సత్తుపల్లి మండల అద్యక్షులు ఆచంట నాగస్వామి, పాలకొల్లు శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ నల్లమోతు నాని, బొర్రా నర్సింహారావు, చంద్రమోహన్‌రెడ్డి, మహేష్ బాబు, రఘునాథ్‌రెడ్డి, రహింతుల్లా, వెంకట్, చిన్ని కృష్ణ తదితరులున్నారు.




## పది పరీక్షా ఫలితాల్లో ప్రైవేట్ పాఠశాలలదే హవా

కల్లూరు, మే 10, ప్రభాతవార్త

2022-2023 సంవత్సరానికి గాను బుధవారం వెలువడిన పదో తరగతి పరీక్షల ఫలితాలలో కల్లూరు మండలంలో ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ప్రతిభ విద్యాలయంలో 90 మంది పరీక్షలు రాయగా 87 మంది ఉత్తీర్ణత సాధించారు. లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో 18 మంది పరీక్ష రాయగా 18 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలాజీ హైస్కూల్‌లో 44 మందికి 43 మంది, సెంచరీ హైస్కూల్‌లో 29 మందికి 25 మంది, విజ్ఞాన్ విద్యానికేతన్‌లో 24 మందికి 24 మంది, సత్య సాయి విద్యానికేతన్‌లో 17 మందికి 17 మంది, తెలంగాణ గ్రామర్ స్కూల్‌లో 97 మందికి 95 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్యే



సత్తుపల్లి, మే 10, ప్రభాతవార్త:

సత్తుపల్లి ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదివిన దాసరి సిరి ఇంటర్ పరీక్షా ఫలితాలలో 972 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో నిలిచింది. సిరి ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో చదువుతూ ఇంటర్ పరీక్షలలో అత్యధిక స్థాయి మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన సిరిని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే సండ్ర శాలువాను కప్పి ఘనంగా సన్మానించారు. దాసరి రానున్న కాలంలో ఉన్నత చదువులు చదివి మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలని ఎమ్మెల్యే ఆకాంక్షిస్తూ తల్లిదండ్రులకు మరియు కళాశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, కౌన్సిలర్‌లు షేక్ చాంద్ పాషా, మట్టా ప్రసాద్,గ్రాండ్‌మౌలాలి, మేలక శ్రీను, పాల్గొన్నారు.

## రైతులు బంధు పథకానికి ఐదేళ్లు పూర్తి ఎమ్మెల్యే

సత్తుపల్లి, మే 10, ప్రభాతవార్త:

దేశానికి రైతు ఎన్నుముక. రైతు లేనిదే రాజ్యం లేదు అనే నాణుడితో రైతులు సంతోషంగా ఉండాలనే దృక్పధంతో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు మేలుకోరి రాష్ట్రంలో రైతు బంధు పథకం ప్రవేశ పెట్టి నేటితో ఐదేళ్లు పూర్తయిందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల వివక్షత చూపుతున్నప్పటికీ సీఎం కేసీఆర్ రైతు పక్షపాతిగా ఉంటూ రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ వ్యవసాయం అంటే రాష్ట్రంలో ఓ పండుగ వాతావరణంలో తీసుకొచ్చిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనటువంటి రైతు బంధు పథకం, రైతు భీమా, వ్యవసాయం కు ఉచిత విద్యుత్‌వంటి బృహోత్తర కార్యమ్రకాలను రైతు కోసం ప్రవేశ పెట్టిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక శాత రైతులు వ్యవసాయ రంగంపై జీవిస్తున్నారని అలాంటి రైతన్నలకు పెట్టుబడి సాయం కింద ముందుస్తుగా రైతు బంధు పథకం అనే విప్లవాత్మక పథకాన్ని ప్రవేశ పెట్టి రైతులకు సీఎం అండగా నిలిచారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర తెలిపారు. తెలంగాణలో ప్రవేశపెట్టిన వ్యవసాయ విధానాలు, జాతీయ నినాదం, దేశ వ్యాప్తంగా రైతాంగాన్ని మేధావులను ఈ పథకం గురించి ఆలోచింప చేస్తుందని అందుకే ఆబ్‌కే బార్ కిషాన్ పథకం నినాధంతో బీఆర్ఎస్ దేశ వ్యాప్తంగా ముందుకు పోతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, కౌన్సిలర్‌లు షేక్ చాంద్ పాషా, మట్టా ప్రసాద్, గ్రాండ్ మౌలాలి, మేలక శ్రీను, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

*ముదిగొండ, మే 10, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం 10వ తరగతి విద్యార్థుల పరీక్షా ఫలితాలు విడుదలైయ్యాయి. ముదిగొండ మండలంలోని 10వ తరగతి పరీక్షలు రాసిన మొత్తం విద్యార్థులు 590 మంది గాను 540విద్యార్థులు ఉత్తీర్ణత సాదించారు. ప్రైవేట్ పాఠశాలలో 96మంది విద్యార్థులకు గాను 95మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలలోనే 9.8 జీపీఏతో ప్రథమ స్దానంలో జడ్పీహెచ్ఎస్ మేమేపల్లి 9.8 జి గణేష్, జడ్పీహెచ్ఎస్ ముదిగొండ 9.8 వై ప్రవీణన, జడ్పీహెచ్ఎస్ పమ్మి 9.8 కె ఆదిలక్ష్మీ, వనంవరి కిష్టాపురం 9.8 ఎన్ రాంచరణ్ ఈ ప్రభుత్వ పాఠశాలకు సంబంధించిన విద్యార్థులు ప్రథమ స్దానంలో నిలిచారు. అదే విధంగా 100కు 100శ్శాతం ఉత్తీర్ణత సాదించిన పాఠశాలలు జడ్పీహెచ్ఎస్ మాదాపురం, జడ్పీహెచ్ఎస్ మేడిపల్లి, జడ్పీహెచ్ఎస్ బాణాపురం, జడ్పీహెచ్ఎస్ చిరుమురి, జడ్పీహెచ్ఎస్ పెద్దమండవ, గ్రామాలకు చెందిన విద్యార్థులందరూ పాసైయ్యారని మండల విద్యాశాఖాధికారి ఇందిరా, జ్యోతి తెలిపారు.

## మాటలకే కేసీఆర్ పరిమితమయ్యాడు...

### కొనుగోలు కేంద్రాల్లో మొలకెక్కుతున్న వడ్లు

### పాలేరు పర్యటనలో ఈటల



*తిరుమలాయపాలెం, మే 10, ప్రభాతవార్త :*

రాష్ట్రంలో ప్రతి రైతును మోసం చేస్తూ మాయమాటలకే ముఖ్యమంత్రి కేసీఆర్ పరిమితమయ్యాడని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు హుజరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. పాలేరు నియోజకవర్గంలో వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. మాదిరిపురం స్టేజీ వద్ద బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకి ఘన స్వాగతం పలికారు. మండలంలోని పాతర్లపాడు బీరోలు ఐకెపి కేంద్రాల్లో కొనుగోలు చేయకుండా నిలువ ఉంచిన వరి ధాన్యం కేంద్రాలను పరిశీలించారు. విలేకరులతో మాట్లాడుతూ.... ఆరుగాలం కష్టం పండిం చిన వరి ధాన్యాన్ని ఐకేపీ కేంద్రాలలో కొనుగోలు చేయకపోవడం వలన అకాల వర్షాలకు వరిధాన్యం తడిసి ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులను గురి చేస్తున్నారన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వడ్లు తడిసి మొలకెత్తాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తడిచిన ధాన్యంతో పాటు ప్రతి గింజను గిట్టుబాటు ధర కేటాయించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కూసుమంచి మండలంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద సమ్మె నిర్వహిస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులకు సంఘీభావం తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం నిరంకుశ ధోరణి విడనాడలని పంచాయితీ కార్యదర్శులను విధుల నుంచి తొలగిస్తామని అనడం కరెక్ట్ కాదని వారికి ఇచ్చిన మాట ప్రకారం రెగ్యులర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు తక్కెళ్ళపల్లి నరేంద్రరావు, మహిళా నాయకురాలు విజయరెడ్డి, పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేక సంతోష్‌రెడ్డి, మండల అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్, నల్లగట్టు శ్రీకాంత్, గుండా శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ విద్యార్థులు

*దమ్మపేట, మే 10 ప్రభాతవార్త:*







బుధవారం విడుదల కాబడిన 10వ తరగతి పరీక్షా పలితాలలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. మండల పరిధిలోని మల్కారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బి ప్రవీణ్ 9.5 గ్రేడ్ పాయింట్‌లు సాధించగా, నాచారం హైస్కూల్‌కు చెందిన ఎం శ్రీలక్ష్మి 9.5 గ్రేడ్ పాయింట్‌లు, గొల్లగూడెం పాఠశాలకు చెందిన కె పెద్దమ్మ 9.5గ్రేడ్ పాయింట్‌లు సాధించారు.

## 14న వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

*నేలకొండపల్లి, మే 10 ప్రభాతవార్త:*

ఈ నెల 14వ తేదీన నేలకొండపల్లి లోని సిపిఎం పార్టీ కార్యాలయం నందు అమరజీవి నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ ఆధ్వర్యంలో నెల నెలా వైద్య శిభిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఏటుకూరి రామారావు బుధవారం విలేకరులకు తెలిపారు. ఉదయం 6గంటల నుంచి 10గంటల వరకు వైద్య శిభిరం నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ప్రతి నెల 2వ ఆదివారం వైద్య శిభిరం నిర్వహించబడుతుందని, ఇప్పటికి ఇది 5వ వైద్య శిభిరమని ఆయన చెప్పారు. ఈ శిభిరంలో నెలకు సరిపడా బిపి, షుగర్ మందులను కేవలం వంద రూపాయలకే ఇవ్వనున్నారని ఆయన చెప్పారు. అలాగే, ఇతర వ్యాధులకు కూడా వైద్య సేవలు ఉచితంగా అందించనున్నారని ఆయన చెప్పారు. ఈ వైద్య శిభిరంలో ఎముకలు, కీళ్ళ వైద్య నిపుణులు డాక్టర్ మేదరమెట్ల అనీల్‌కుమార్, ఎండి జనరల్ మెడిసిన్ డాక్టర్ కొల్లి అనుదీప్ రోగులకు వైద్య సేవలు అందిస్తారని ఆయన చెప్పారు. ప్రజలు అందరూ ఈ వైద్య శిభిరంను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య శిభిరం నిర్వాహకులు గుడవర్తి నాగేశ్వరరావు, కేవి రామిరెడ్డి, టకట్టెకోల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సిలో ఉత్తమ ఫలితాలను సాధించిన ఎంజెపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు



*కామేపల్లి, మే 10 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టెన్త్ విద్యార్థులు బుధవారం ప్రకటింటిన ఫలితాలల్లో అత్యంత ప్రతిభను కనపరిచి అద్భుత విజయాలను నమోదు చేశారు. ఈ ఫలితాలలో ఇంగ్లీష్ మీడియంలో 39/39తో విజయం సాధించారు. దిరిశాల శృతి 9.7, మోడేపల్లి కీర్తిబిందు 9.7, వరికొల్లు గణేష్ 9.5, రేగళ్ళ ఉషశ్రీ 9.3, సయ్యద్ నసీర్‌బాబు 9.3, ఆముదాల మనోజ్ 9.3 , బానోత్ రూపశ్రీ 8.3, ప్రణదీప్ 8.3, సోమనబోయిన స్వప్న 8.2, గౌరి సంజన 8.2, గుంజి పావని 8.2, బానోత్ విగ్నేష్ 8.0, కల్లేపల్లి స్పందన 7.7 అత్యధిక గ్రేడ్ పాయింట్స్‌తో పాసై మంచి ఫలితాలను నమోదు చేసిన విద్యార్ధిని విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు కామేశ్వరరావు, నేషనల్ గ్రీన్ కోర్ కన్వీనర్ పెసర ప్రభాకర్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ దేవండ్ల శైలజా రామకృష్ణ, సీనియర్ ఉపాధ్యాయులు సత్యనారాయణ, శ్రీనివాస్, రవికుమార్, మురళి, కృష్ణ, పద్మ, ఈర్చా, స్వర్ణలత, గంగ, వెంకట్‌రెడ్డి, ప్రసాద్, కబీర్‌దాస్, రఘుకుమార్, బాబురావు, రాజశేఖర్, శ్రీనివాస్, ఆఫీస్ సిబ్బంది శర్మ, రంజాన్, పద్మ, గ్రామస్తులు అభినందించారు.

## పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి



*నేలకొండపల్లి, మే 10 ప్రభాతవార్త:*

బిజేపి పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని బిజేపి సీనియర్ నాయకుడు, హుజూరాబాద్ శాసనసభ్యుడు ఈటెల రాజేందర్ పిలుపు నిచ్చారు. బుధవారం రాత్రి నేలకొండపలి ్ల లోని మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు స్వగృంహంకు ఆయన విచ్చేసారు. ఈ సందర్భంగా బిజేపి నేత ఈటెల రాజేందర్‌కు మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణరావు శాలువా కప్పి సన్మానించారు. తన కుమారుడి వివాహ వేడుకలకు సంభందించిన పెళ్ళికార్డును మన్నె కృష్ణారావు ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌కు అందచేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్‌మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధరరెడ్డి, బిజేపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, బిజేపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు చావా కిరణ్, మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ఎస్‌కే.షరీఫుద్దీన్, బిజేపి యువమోర్చా జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్, బిజేపి జిల్లా, మండల నాయకులు కోటి హనుమంతరావు, భవనాసి దుర్గారావు, సూరేపల్లి జ్ఞానరత్నం, మన్నె రాధాకృష్ణ, మర్రి శివ తదితరులు పాల్గొన్నారు.




## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

*నేలకొండపల్లి, మే 10 ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపలి ్ల ఎంపిడివో కే.జమలారెడ్డి వెల్లడించారు. నేడు, రేపు రెండు రోజులు మాత్రమే ఈ కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆయన చెప్పారు. నేలకొండపలి ్ల పిహెచ్‌సి ఆధ్వర్యంలో బుధవారం రాజారామ్‌పేట గ్రామం నందు ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిభిరంను ఆగ్రామ సర్పంచ్ కుండా ధనలక్ష్మీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్, కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ మణిబాబు, పిఎంవోవో ప్రవీణ, పిహెచ్ఎన్ చావా దుర్గ, హెచ్ఇవోలు వీరన్న, చంద్రశేఖర్, ఏఎన్ఎం శ్రీదేవి, గ్రామ కార్యదర్శి హరి, గ్రామ పెద్దలు కుండా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 15 నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు

*నేలకొండపల్లి, మే 10 ప్రభాతవార్త:*



సిఎం కప్-2023 నిర్వహణలో భాగంగా నేలకొండపల్లి మండలం నందు ఈ నెల 15వ తేదీ నుంచి 17వ తేదీ వరకు మండల స్థాయి క్రీడా పోటీలు స్దానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణ నందు నిర్వహించనున్నట్లు నేలకొండపలి ్ల ఎంపిడివో కే.జమలారెడ్డి బుధవారం విలేకరులకు తెలిపారు. స్త్రీ, పురుషులకు కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, అద్లెటిక్, ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. క్రీడా పోటీలలో పాల్గొనదల్చిన క్రీడాకారుల వయస్సు 15 సంవత్సరాల నుంచి 36 సంవత్సరాల మధ్య వయస్సు కల్గినవారై ఉండాలని, ప్రతి గ్రామ పంచాయతీ నుండి ఒక క్రీడాంశమునకు ఒక టీమ్ మాత్రమే పాల్గొనాలని ఆయన చెప్పారు. ఆసక్తి కల్గిన క్రీడాకారులు తమ పేర్లను సంభందిత గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈ నెల 12వ తేదీ సాయంత్రం 5గంటల లోపుగా పంపాలని ఆయన కోరారు.

## వంద శాతం టీకా లక్ష్య సాధనగా పని చేయాలి



*నేలకొండపల్లి, మే 10 ప్రభాతవార్త:*


వంద శాతం టీకా లక్ష్య సాధన దిశగా వైద్య సిబ్బంది పని చేయాలని జిల్లా వ్యాక్సిన్ మేనేజర్ సిహెచ్ రమణ వెల్లడించారు. అర్హులైన గర్భిణీలను, చిన్నారులను గుర్తించి సకాలంలో సక్రమంగా టీకాలు వేయాలని ఆయన చెప్పారు. చిన్నారులకు టీకాలే ఆరోగ్యరక్ష అని, ప్రజలు అందరు తమ పిల్లలకువిధిగా టీకాలు వేయించాలని ఆయన చెప్పారు. కోవిడ్ నివారణకు బూస్టర్ డోస్ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నదని అర్హులైన వారు వాటిని ఉపయోగించుకోవాలని ఆయన చెప్పారు. బుధవారం నేలకొండపల్లి, పైనంపలి ్ల, గువ్వలగూడెం గ్రామాలలో జరుగుతున్న టీకా కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. వైద్య సిబ్బందికి ఆయన పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపలి ్ల పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్, విసిసిఎం సతీష్ , పిహెచ్ఎన్ చావా దుర్గ, హెచ్ఇవోలు వీరన్న, చంద్రశేఖర్, హెచ్ఎస్ బేబీరాణి, ఏఎన్ఎంలు నాగమణి, స్వాతి, ఉమా, నాగమణి, జ్యోస్నా, ఆశ వర్కర్‌లు పాల్గొన్నారు.

# అడవులు అంతరించిపోతే మానవాళికి మనుగడ లేదు

**-తునికాకు కార్మికులకు బోనస్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి**


**-43వేల మంది బీడీ కార్మికులకు లబ్ధి**

**-దుమ్ముగూడెం మండలంలో బోనస్ చెక్కులను లాంఛనంగా ప్రారంభించిన అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి**




**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

అడవులు అంతరించుకుపోతే మానవాళికి మనుగడ లేదని అడవులను సంరక్షించుకునే బాధ్యత అందరి బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. తునికాకు కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బోనస్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి దుమ్ముగూడెం మండలంలో పర్యటించి బీడీ కార్మికులకు బుధవారం బోనస్ చెక్కులను అందించారు. ములకపాడు గ్రామం వద్ద అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత ములకపాడు సభా వేదికకు వచ్చే ముందు దుమ్ముగూడెం పీహెచ్‌సీ ఆవరణలో మంత్రి మొక్కను నాటారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రం దేశంలో ఒక రోల్‌మోడల్‌గా నిలిచిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం కింద అనేక కార్యక్రమాలు చేపట్టామని హరితహారం, బృహత్ పల్లెప్రకృతి వనాలు, ఎవెన్యూ ప్లాంటేషన్ తదితర కార్యక్రమాల ద్వారా తెలంగాణ రాష్ట్రంలో పచ్చదనాన్ని తీసుకువచ్చాయని ఆయన తెలిపారు. హరితహారం కింద 2030 కోట్ల మొక్కలు నాటామని, తునికాకు సేకరణలో భాగంగా బీడీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 2016 నుండి 2021 వరకు 5 సంవత్సరాలకు గాను పెండింగ్ బోనస్‌ను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించేందుకు నిధులు విడుదల చేసిందని, 43వేలమంది బీడీ కార్మికులకు సుమారు రూ.100 కోట్లు విడుదల చేసిందని ఆయన గుర్తుచేశారు. ఈ యొక్క బోనస్ డబ్బులను దళారుల మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలలో జమ అయ్యేలా అటవీ సంరక్షణ కార్పొరేషన్ ద్వారా బోనస్‌లు జమ అయ్యేలా చర్యలు తీసుకున్నామని దుమ్ముగూడెం మండలంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం బుధవారం లాంఛనంగా ప్రారంభించి వారం రోజుల్లో బీడీ కార్మికుల అందరి ఖాతాల్లో బోనస్ జమ అయ్యేలా చర్యలు చేపట్టామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోడు భూముల సమస్యలపై పరిష్కరించే విధంగా ఇటీవల సర్వేను నిర్వహించామని, సుమారు 1 లక్ష 50వేల మందికి నాలుగు లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చే కార్యక్రమం త్వరలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుందని మంత్రి తెలిపారు. పోడు భూములు రాని ఆదివాసీ గిరిజనులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించినట్లుగా గిరిజన బంధు ద్వారా ప్రభుత్వం వారిని ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర తలసరి ఆదాయం పెరుగుతుందని, భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రం రోల్‌మోడల్ నిలిచిందని ఆయన అన్నారు. అనంతరం దుమ్ముగూడెం, చర్ల మండలాలకు చెందిన తునికాకు కార్మికులకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి చేతులమీదుగా లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో పీసీసీఎఫ్‌ఆర్‌ఎం దోబ్రియాల్, సీపీఎఫ్ వరంగల్ డీఈ బీమానాయక్, డీఎఫ్‌వో లక్ష్మణ్‌రంజిత్‌నాయక్, జిల్లా కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్, ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, దుమ్ముగూడెం ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, తునికాకు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్**

**ఖమ్మం, మే 10, ప్రభాతవార్త:**



జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ అన్నారు. బుధవారం ఐడిఓసీలో సమావేశ మందిరంలో అధికారులతో ఎస్డీఎఫ్, సిడిపి,డిఎంఎఫ్టి, సీఎం అస్యూరెన్స్ నిధులతో చేపడుతున్న పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులు అగ్రిమెంట్ ప్రకారం నిర్ణీత సమయంలో పూర్తయ్యేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. శాఖల వారిగా చేపడుతున్న పనులు, పూర్తయిన పనులు, పురోగతిలో ఉన్న పనులు పూర్తికి కార్యచరణ గురించి సూచనలు చేశారు. ప్రతి రోజు పురోగతి పై అధికారుల సమీక్ష చేయాలన్నారు. జూన్ మొదటి వారంలోగా ఎస్డీఎఫ్, సిడిపి,డిఎంఎఫ్టి నిధులతో చేపడుతున్న పనులు పూర్తవలన్నారు. సీఎం అస్యూరెన్స్ కింద జిల్లాకు రూ. 248.40 కోట్లు 3,194 పనులకు గాను మంజూరు అయినట్లు తెలిపారు. ఇట్టి పనులకు టెండర్ల ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి జూన్ మొదటి వారంలోగా పనులన్నీ గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు ఈ సమావేశంలో సిపిఓ శ్రీనివాస్, జెడ్పి సీఈఓ అప్పారావు, పీఆర్ ఎస్ఇ సుదర్శన్ మరియు వివిధ శాఖల ఇఇలు శ్యామ్ ప్రసాద్, కెవికె శ్రీనివాస్, చంద్రమౌళి, తానాజి, రంజిత్, కృష్ణలాల్, పుష్పలత, ఉమామహేశ్వరరావు, డిఇలు, ఏఇలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డిస్ట్రిక్ట్ పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్‌మీట్ వేడుకలు

**- క్రీడా పోటీల్లో గెలుపొందిన పోలీసు అధికారులకు, సిబ్బందికి బహుమతులు అందజేసిన ఎస్పీ**



**కొత్తగూడెం క్రైం, మే 10 – ప్రభాతవార్త:**

జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రాపురంలో డిస్ట్రిక్ట్ పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ ముగింపు సంబురాలు అంబరాన్నంటాయి. గత మూడు రోజులుగా నిర్వహించిన క్రీడా పోటీల్లో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. నిర్వహించిన అన్ని క్రీడా పోటీలు కూడా ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగాయి. జిల్లా ఎస్పీ వినీత్ మాట్లాడుతూ... వంద మీటర్ల పరుగుపందెంలో ఫైనల్, టగ్ ఆఫ్ వార్ ఫైనల్ పోటీలను నిర్వహించారు. నిరంతరం విధి నిర్వహణలో ప్రజలకు సేవలందిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందిని ఈ స్పోర్ట్స్ మీట్ ద్వారా కలవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. దైనందిన జీవితంలో ప్రతీ ఒక్కరికీ క్రీడలు, వ్యాయామం ఒక భాగంగా ఉండాలని, ముఖ్యంగా పోలీస్ శాఖలో పనిచేసే ప్రతీ ఒక్కరూ తమ శారీరక ధృడత్వాన్ని కాపాడుకోవడానికి ఏదో ఒక వ్యాయమం గానీ, క్రీడను కానీ అలవాటుగా చేసుకోవాలని సూచించారు. క్రీడల్లో గెలుపోటములు సాధారణమని, క్రీడా స్ఫూర్తితో ఓటమిని కూడా ఆనందంగా స్వీకరించినప్పుడే జీవితంలో కూడా ఒడిదుడుకులను ఎదుర్కోగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయిమనోహర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్‌బాబు, డీఎస్పీలు రెహమాన్, వెంకటేష్, రాఘవేందర్‌రావు, రహనమూర్తి, ఆర్ఐలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## హోం మినిష్టర్ చేతుల మీదుగా ఉత్తమ పోలీసు అవార్డు అందుకున్న హెడ్‌కానిస్టేబుల్ సురేష్

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**




పోలీసు శాఖలో వివిధ విభాగాలలో ఉత్తమ సేవలు అందిస్తున్న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 224 మంది పోలీసులకు గురువారం నాడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, హోం శాఖ మంత్రివర్యులు మహబూబ్ అలీ చేతులమీదుగా హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో ప్రతిభ పురస్కారాలను ఇవ్వడం జరిగింది. ఈ అరుదైన అవార్డుకు దుమ్ముగూడెం మండలం పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ గాలి సురేష్‌కు దక్కింది. 2019వ సంవత్సరంలో పేరూరు పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న సమయంలో ఏజెన్సీలోని సురేష్ ప్రతిభను గుర్తించి ఆనాడే రాష్ట్ర స్థాయిలో గౌరవించే అరుదైన ఉత్తమ పోలీసు అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. అటువంటి అవార్డు రాష్ట్ర అత్యున్నత స్థాయి పోలీసు అదికారుల సమక్షంలో హోం శాఖ మాత్యుల చేతులమీదుగా తీసుకోవడం రాష్ట్ర పోలీసు శాఖలో పనిచేస్తున్న సిబ్బంది అందరికి దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు సురేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక పోలీసు అధికారులు, సిబ్బంది సురేష్‌కు అభినందనలు తెలియజేశారు.

## పాలేరుపై ఎర్రజెండా ఎగరడం ఖాయం : తమ్మినేని

**సమస్యల పరిష్కారానికి జూన్, జులై నెలలో సమరశీల పోరాటాలు**

**పంచాయతీ కార్యదర్శుల, గ్రామ దీపికల పోరాటానికి మద్దతు**

**బీజేపీ చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలి**




**ఖమ్మం, ప్రభాతవార్త**

పాలేరు నియోజకవర్గంలో పోటీ ఖాయమని, ఎర్రజెండా ఎగరడం ఖాయమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం ఖమ్మంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఎన్నికలు పొత్తులు, దేశ, రాష్ట్ర రాజకీయాలపై ఆయన ప్రసంగించారు. అనేక ఉద్యమాలకు నిలయమైన పాలేరు నియోజకవర్గంలో సీపీఎం సత్తా చాటాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉన్న సమస్యలు స్థానిక సమస్యలపై ప్రజల పక్షాన సమరశీల పోరాటాలు నిర్వహించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, గ్రామ దీపికల పోరాటానికి సీపీఎం సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం రానున్న జూన్, జులై నెలలో నియోజకవర్గ వ్యాప్తంగా ఆందోళనలు చేయనున్నట్లు, ఈ పోరాటాలకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. స్థానిక ఖమ్మం సుందరయ్య భవనంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు బుగ్గవీటి సరళ అధ్యక్షతన జరిగిన పాలేరు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న స్థానిక సమస్యలపై జూన్, జులై నెలల్లో మండల కేంద్రాల్లో నిర్వహించనున్న పోరాటాలను కార్యకర్తలు సిద్ధం కావాలని అన్నారు. బీజేపీ సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను నమ్మించేందుకు ప్రయత్నం చేస్తుందని ఇలాంటి తప్పుడు ప్రజాచారలను తిప్పికొట్టేవిధంగా కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, బండి రమేష్, షేక్ బషీరుద్దీన్, గుడవర్తి నాగేశ్వరరావు ఊరడి సుదర్శన్‌రెడ్డి, నండ్ర ప్రసాద్, కొమ్ము శ్రీను, కెవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.